News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :248 | ఖమ్మం | శనివారం అక్టోబర్ 18, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## భవిష్యత్తును మార్చేది సంస్కరణలే

- ముఖ్యమంత్రి చంద్రబాబు
- జీఎస్టీపై పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్ల ప్రదానం



భవిష్యత్తును మార్చేది సంస్కరణలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలపై

వివరాలు 2లో..

## వైన్స్ షాపు టెండర్లకు ఒక్కరోజే 25 వేల దరఖాస్తులు



తెలంగాణలో వైన్స్ షాపులకు దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. 2620 మద్యం షాపులకు అప్లికేషన్స్ స్వీకరిస్తున్నారు ఎక్సైజ్ శాఖ అధికారులు. అక్టోబర్ 17న శు క్రవారం ఒక్కరోజే రికార్డ్ స్థాయిలో 25 వేల దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ఇప్పటి వరకు మొత్తం 50 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు ఎక్సైజ్ శాఖ అధికారులు. వ్యక్తిగత ఆర్థిక నిర్వహణ కోర్సులు 18వ తేదీ శనివారం మద్యం దరఖాస్తులు స్వీకరించడానికి చివరి రోజు కావడంతో 50 వేల దరఖాస్తులు వస్తాయని

వివరాలు 2లో..



### బీసీ రిజర్వేషన్లపై

# అన్ని వేళ్లూ బీజేపీ వైపే!

### రాజ్ భవన్ ముందు బైఠాయించిన సీపీఎం

**రాజ్యాంగ బద్ధంగా 42% రిజర్వేషన్లు ఇవ్వాలి**

బీసీల పట్ల నిర్లక్ష్యం ఆపండి
హక్కుల కోసమే మా పోరాటం
ఎంపీ, బీసీ నేత ఆర్ కృష్ణయ్య

వివరాలు 2లో..

- రాజ్ భవన్ ముందు బైఠాయించిన సీపీఎం
- అఖిల పక్షాన్ని తీసుకెళ్లాలంటున్న డిప్యూటీ సీఎం
- రామచందర్‌రావు ముందుకు రావాలన్న భట్టి విక్రమార్క
- బీసీ రిజర్వేషన్ల కోసం బీజేపీ పైనా ఒత్తిడి తేస్తామన్న కృష్ణయ్య
- బీజేపీ బంద్ లో పాల్గొంటోందంటే బిల్ పాస్ చేసినట్టు భావించాలా: జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్లపై అన్ని పార్టీలు, బీసీ సంఘాలు బీజేపీనే టార్గెట్ చేస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తలుచుకుంటే 42% రిజర్వేషన్లు సాధ్యమేనని, కావాలనే గవర్నర్ వద్ద ఆర్డినెన్స్ ఆపాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజ్యంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చి రిజర్వేషన్లను పెంచడం కూడా సాధ్యమేనని అంటున్నారు. బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన రేపటి బంద్ కు అన్ని పార్టీలూ మద్దతు పలికాయి. కొద్ది సేపటి క్రితం ఇదే విషయమై సీపీఎం నాయకులు గవర్నర్ ను కలిసేందుకు రాజ్ భవన్ కు రాగా.. లోనికి అనుమతించలేదు. దీంతో వారు రాజ్ భవన్ వద్ద ఆందోళనకు దిగారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ అడ్డంకి అని విమర్శించారు. ఈ ఆందోళనలో ఎస్ వీరయ్య, సాగర్, తమ్మినేని వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.ఇదిలా ఉండగా రేపటి బంద్ ను విజయవంతం చేయాలని కోరుతూ ఆర్ కృష్ణయ్య, మందకృష్ణమాదిగ, అద్దంకి దయాకర్ సహా పలువురు నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా అద్దంకి మాట్లాడుతూ.. బీజేపీ అనుకుంటే బీసీలకు 42% రిజర్వేషన్లు సాధ్యమేనని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్ లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్ లో పాల్గొంటోంది.. అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్టు భావించాలా? అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు.

## జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలవాలి..అభివృద్ధి జరగాలి



- నువ్వు గెలవాలి..అభివృద్ధి జరగాలి
- అన్ని వర్గాలనూ కలుపుకోని పోవాలె
- నవీన్ యాదవ్ కు ఎంపీ అసద్ మద్దతు
- ఆలింగనం చేసుకొని ఆల్ ది బెస్ట్
- అట్టహాసంగా నవీన్ యాదవ్ నామినేషన్
- హాజరైన మంత్రులు వివేక్, పొన్నం,మేయర్

హైదరాబాద్: పదేండ్ల పాటు రాష్ట్ర పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. కాంగ్రెస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఇవాళ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా షేక్ పేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎంపీ అసదుద్దీన్ నవీన్ యాదవ్ ను

వివరాలు 2లో..

### గోషామహల్ నియోజకవర్గంలో

## రూ. 110 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

- నియోజకవర్గంలోని కుల్సుంపురాలో ఆక్రమణలు
- 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న హైడ్రా
- ఈ భూమి తనదిగా చెబుతున్న అశోక్ సింగ్ అనే వ్యక్తి
- కోర్టులో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు



హైదరాబాద్ నగరంలోని కుల్సుంపురాలో దాదాపు రూ. 110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా పరిరక్షించింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని కుల్సుంపురాలో జరిగిన ఆక్రమణలను తొలగించి, 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. ప్రజావసరాల కోసం ఈ భూమిని ఉపయోగించాలని ప్రభుత్వం గతంలో భావించింది. ముఖ్యంగా,

వివరాలు 2లో..



## భారతదేశ పురోగతికి నదులే రహదారులు

- జలమార్గాల అభివృద్ధిపై కేంద్ర మంత్రి సోనోవాల్ వ్యాసం షేర్ చేసిన ప్రధాని మోదీ
- 2014లో 5గా ఉన్న జాతీయ జలమార్గాలు ఇప్పుడు 111కి పెంపు
- పదేళ్లలో 18 నుంచి 145 మిలియన్ టన్నులకు చేరిన సరకు రవాణా
- రివర్ టూరిజంలోనూ భారీ వృద్ధి... 25 క్రూయిజ్ నౌకలు ఏర్పాటు
- వికసిత్ భారత్ లక్ష్యంలో జలమార్గాలే కీలకమన్న కేంద్రం

వివరాలు 2లో..

## వనం నుంచి జనంలోకి..

- ఆశన్న సహా 208 మంది మావోయిస్టుల లొంగుబాటు
- ఛత్తీస్‌గఢ్‌లో చరిత్రాత్మక ఘట్టం



మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు ఎలియాస్ రూపేశ్ ఎలియాస్ ఆశన్న సహా 208 మంది ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పుర్‌లో శు క్రవారం డీజీపీ అరుణ్‌దేవ్ గౌతమ్

వివరాలు 2లో..

### రేవంత్ రెడ్డి గన్ కల్చర్ తీసుకువచ్చారు..

## వ్యాపారవేత్తలకు తుపాకులు చూపించి బెదిరిస్తున్నారు

- కాంగ్రెస్ నాయకులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణ
- కేటీఆర్ వర్షం పడుతుంటే గుర్నానీకి గొడుకు పట్టి పెట్టుబడులను ఆహ్వానించారని వ్యాఖ్య
- ఏం సాధించారని ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారని నిలదీత



తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గన్ కల్చర్‌ను ప్రోత్సహిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు తుపాకులు చూపి వ్యాపారవేత్తలను బెదిరించి అక్రమ

వివరాలు 2లో..

## పోలీసులకు పౌరులను కొట్టడం అలవాటైంది..

### చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు: ఏపీ హైకోర్టు




- పోలీసుల తీరుపై హైకోర్టు తీవ్ర అసహనం
- పౌరులను కొట్టడం అలవాటుగా మార్చుకున్నారని వ్యాఖ్య
- 2016 నాటి కేసులో 8 ఏళ్లయినా దర్యాప్తు పూర్తికాలేదని అసహనం
- కర్నూలు బాధితుడు ఇప్పటికీ నడవలేని దుస్థితి
- హైకోర్టు డ్రైవర్‌పై దాడి ఘటన ప్రస్తావన
- కోర్టు ఆదేశాలతోనే ఫైనల్ రిపోర్ట్ దాఖలు

రాష్ట్రంలో పోలీసుల వైఖరిపై ఏపీ హైకోర్టు తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేసింది. పౌరులను అక్రమంగా నిర్బంధించడం, వారిపై దాడి చేయడం పోలీసులకు ఒక అలవాటుగా మారిందని ఘాటుగా వ్యాఖ్యానించింది. నిందితులపై హత్య కేసు

వివరాలు 2లో..

## దేశీయ రక్షణ రంగంలో కొత్త శకం.. నాసిక్‌లోనూ తేజస్ జెట్ల తయారీ

- నాసిక్‌లో తయారైన తొలి తేజస్ ఎంకే1ఏ విమానం విజయవంతం
- కొత్త ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్
- తేజస్ జెట్ల కోసం ఏర్పాటైన మూడో హాల్ యూనిట్ ఇది
- తేజస్ కొనుగోలుకు పలు దేశాలు ఆసక్తి చూపుతున్నాయని వెల్లడి
- నాసిక్ ప్లాంటులో ఏటా 8 యుద్ధ విమానాల తయారీ లక్ష్యం



భారత రక్షణ రంగ స్వావలంబన దిశగా మరో కీలక ముందడుగు పడింది. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్) నాసిక్ కేంద్రంలో తయారు చేసిన మొట్టమొదటి తేలికపాటి యుద్ధ విమానం (ఎల్‌సీఏ) తేజస్-ఎంకే1ఏ శుక్రవారం తన తొలి ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుంది. రక్షణ శాఖ

వివరాలు 2లో..

# నేడు బీసీ ఐకాస రాష్ట్ర బంద్



**అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా,విద్యార్థి సంఘాలు, సంస్థల మద్దతు**

**అత్యవసర సర్వీసులకు మినహాయింపు**

బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం శనివారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు బీసీ ఐకాస పిలుపునిచ్చింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాలని సూచించింది. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడె మోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి,

వివరాలు 2లో..

## భారతదేశ పురోగతికి నదులే రహదారులు

భారతదేశ నదులు కేవలం వారసత్వ చిహ్నాలు మాత్రమే కావని, అవి దేశ ప్రగతికి కొత్త రహదారులుగా మారాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. గత కొన్నేళ్లుగా దేశంలో జలమార్గాలను అభివృద్ధి చేయడం ద్వారా రవాణా, పర్యాటక రంగాలు బలోపేతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్ రాసిన ఒక ప్రత్యేక కథనాన్ని ప్రధాని శుక్రవారం తన 'ఎక్స్' సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు."వికసిత్ భారత్ నిర్మాణం దిశగా పునరుజ్జీవం పొందిన మన జలమార్గాలు ఎలా పయనిస్తున్నాయో" వివరిస్తూ సోనోవాల్ ఈ వ్యాసాన్ని రాశారు. ఒకప్పుడు మన దేశంలో నదులే ప్రధాన రవాణా మార్గాలుగా ఉండేవని, రోడ్లపై ట్రక్కుల హవా పెరగకముందే పట్నా, దిబ్రూగఢ్ వంటి ప్రాంతాల నుంచి కోల్‌కతాకు సరుకులు నదుల మీదుగానే చేరేవని సోనోవాల్ గుర్తుచేశారు. "భారత నదులే మన తొలి హైవేలు. కాలక్రమేణా రైలు, రోడ్డు మార్గాలు రావడంతో వాటి ప్రాధాన్యం తగ్గింది" అని ఆయన తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం, భారత అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ (ఐడబ్ల్యూఏఐ) కృషితో ఇప్పుడు నదులకు మళ్లీ పూర్వ వైభవం వస్తోందని సోనోవాల్ వివరించారు. 2014 వరకు దేశంలో కేవలం 5 జాతీయ జలమార్గాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 111కి పెరిగిందని, వీటిలో 32 ఇప్పటికే కార్యకలాపాలు సాగిస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఈ మార్పు వల్ల తక్కువ ఇంధన వినియోగం, తక్కువ కాలుష్యం, చౌకైన రవాణా వంటి ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు.జలమార్గాల ద్వారా సరకు రవాణాలో అద్భుతమైన పురోగతి కనిపిస్తోందని గణాంకాలతో సహా వివరించారు. 2013-14లో కేవలం 18 మిలియన్ టన్నులుగా ఉన్న సరకు రవాణా, 2024-25 నాటికి 145 మిలియన్ టన్నులకు పెరిగిందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో 2030 నాటికి 200 మిలియన్ టన్నులు, 2047 నాటికి 250 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుందని తెలిపారు.

అదే సమయంలో నదీ పర్యాటకం (రివర్ టూరిజం) కూడా వేగంగా అభివృద్ధి చెందుతోందని సోనోవాల్ అన్నారు. దశాబ్దం క్రితం కేవలం 5 క్రూయిజ్ నౌకలు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 13 జలమార్గాల్లో 25 క్రూయిజ్ నౌకలు సేవలందిస్తున్నాయని చెప్పారు. గంగా, బ్రహ్మపుత్ర, కేరళ బ్యాక్‌వాటర్స్ ఈ రంగంలో ముందున్నాయని, వారణాసి, కోల్‌కతా, పాట్నా, గౌహతి వంటి టెర్మినళ్లను ఆధునికీకరిస్తున్నామని ఆయన తన వ్యాసంలో పేర్కొన్నారు.

### గోషామహల్ నియోజకవర్గంలో

## రూ. 110 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

- మొదటి పేజి తరువాయి

ఈ స్థలాన్ని డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి కేటాయించే యోచనలో ప్రభుత్వం ఉంది. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఈ భూమిని పరిరక్షించాల్సిందిగా హైడ్రాను కోరారు. స్థానికులు కూడా భూ ఆక్రమణలపై హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు శుక్రవారం హైడ్రా సిబ్బంది ఆక్రమణలను తొలగించారు.అయితే, అశోక్ సింగ్ అనే వ్యక్తి ఈ భూమి తనదని వాదిస్తున్నాడు. ఈ క్రమంలో, సిటీ సివిల్ కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. ఇదివరకే రెవెన్యూ అధికారులు రెండుసార్లు ఈ భూమిలో ఆక్రమణలను తొలగించారు.అయినప్పటికీ, అశోక్ సింగ్ ఆ స్థలాన్ని ఖాళీ చేయలేదు. అంతేకాకుండా, ఖాళీ చేయించేందుకు ప్రయత్నించిన అధికారులపై దాడులకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అశోక్ సింగ్‌పై లంగర్‌హౌస్, మంగళ్‌హాట్, షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లలో ఎనిమిదికి పైగా కేసులు నమోదయ్యాయి.

## వనం నుంచి జనంలోకి..

-మొదటిపేజీ తరువాయి

సమక్షంలో లొంగిపోయారు. వీరిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులున్నారు. 153 ఆయుధాలను అప్పగించారు. వీటిలో ఏకే47లు 18, అండర్ బ్యారెల్ గ్రనేడ్ లాంచర్ (యూబీజీఎల్)1, ఇన్సాస్ రైఫిల్స్ 23, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్స్ (ఎస్ఎల్ఆర్) 17, కార్బన్లు 4, రైఫిల్స్ 36, ఇతర తుపాకులు కొన్ని ఉన్నాయి. లొంగిపోయిన వారిలో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ నుంచి 50 మంది ఉన్నారు. రూపేశ్‌తో పాటు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రణిత, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు భాస్కర్ ఎలియాస్ రాజ్‌మన్ మాండవి.. దన్ను వెట్టి ఎలియాస్ సంతు..రాజు సలాం, రతన్, మీనా, ప్రసాద్ వంటి అగ్రనేతలు ఉన్నారు. ఇంకా డివిజనల్ కమిటీ సభ్యులు 15 మంది, ఏరియా కమిటీ సభ్యులు 40, పార్టీ సభ్యులు 78 , పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ- రెవల్యూషనరీ పీపుల్స్ కమిటీ సభ్యులు 22 మంది ఉన్నారు. అంతకు ముందు మూడు బస్సుల్లో వచ్చిన మావోయిస్టులకు రాజ్యాంగ పుస్తకం, గులాబీ పువ్వుతో ఆహ్వానించారు. ప్రత్యేక కారులో ఆశన్న పోలీసు లైన్స్‌కు చేరుకున్నారు. ఐజీ సుందర్‌రాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీజీపీ మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజం అంతం కావడానికి ఇదో చరిత్రాత్మక మైలురాయని చెప్పారు. ఇది అతిపెద్ద లొంగుబాటు అని పేర్కొన్నారు.

**ఆయుధాలతో లొంగిపోయిన మావోయిస్టులు**

**మూడేళ్ల పాటు ఆర్థిక సాయం: సీఎం విష్ణుదేవ్‌సాయ్**

లొంగిపోయిన మావోయిస్టులందరికీ ప్రభుత్వం మూడేళ్ల పాటు ఆర్థికసాయం అందిస్తోందని సీఎం విష్ణుదేవ్‌సాయ్ పేర్కొన్నారు. పునరావాస విధానం ద్వారా వారికి పూర్తి ప్రయోజనాలు లభిస్తాయని వివరించారు. గౌరవప్రద జీవితం వైపుగా వెళ్లేందుకు వారికి ఇళ్లు, జీవనోపాధి కోసం భూములు ఇస్తామని చెప్పారు. మాడ్ డివిజన్ కమిటీ పూర్తిగా లొంగిపోయిందని హోంమంత్రి విజయశర్మ ప్రకటించారు.

## భవిష్యత్తును మార్చేది సంస్కరణలే

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం నిర్వహించిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచారంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలు శుక్రవారం సీఎంను సచివాలయంలో కలిశారు. 17మంది విజేతలకు ఆయన సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. కేంద్రం తెచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారా? అని సీఎం అడిగారు. నిత్యావసరాల్లోని చాలా వస్తువులు సున్నా, 5% శ్లాబ్‌లోకి వస్తున్నాయని, దీనివల్ల చాలావరకు ధరలు తగ్గాయని విద్యార్థులు సమాధానమిచ్చారు. నాటిన కొంత కాలానికి చెట్టు ఫలాలు ఇచ్చేలా.. సంస్కరణలను ఇప్పుడు అమలుచేస్తే కొన్నిరోజుల తర్వాత ఆ ఫలితాలు ప్రజలకు అందుతాయని సీఎం తెలిపారు. జీఎస్టీ లాంటి సంస్కరణలను అర్థం చేసుకుని, వాటిపై వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీల్లో పాల్గొనడం, వాటిల్లో విజేతలుగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు.

## పోలీసులకు పౌరులను కొట్టడం అలవాటైంది..

-మొదటిపేజీ తరువాయి

లేదా దొంగతనం కేసు నమోదు చేసినా, చట్టప్రకారం నడుచుకోవాలే తప్ప, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అధికారం పోలీసులకు లేదని స్పష్టం చేసింది.

కర్నూలు జిల్లా చిప్పగిరి గ్రామానికి చెందిన గొల్ల జయపాల్ యాదవ్‌ను 2016లో సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని తీవ్రంగా కొట్టారని, ఆ దెబ్బల కారణంగా బాధితుడు ఎనిమిదేళ్లు గడిచినా ఇప్పటికీ సరిగా నడవలేని దుస్థితిలో ఉన్నాడని కోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. తనను చిత్రహింసలకు గురిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని జయపాల్ 2016లో ఫిర్యాదు చేస్తే, ఇన్నేళ్లయినా ఆ కేసులో తుది నివేదిక దాఖలు చేయకపోవడంపై న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో పోలీసుల పనితీరును ఉదహరిస్తూ న్యాయమూర్తి మరో ఘటనను గుర్తుచేశారు. "ఇటీవల హైకోర్టులో పనిచేసే డ్రైవర్‌పై మంగళగిరి సీఐ దాడి చేశారు. మేము జోక్యం చేసుకుని జిల్లా ఎస్పీని పిలిపించి మాట్లాడితే తప్ప కేసు నమోదు చేయలేదు. ఆ తర్వాత స్వయంగా డీజీపీతో మాట్లాడటంతో దర్యాప్తు అధికారిని నియమించి, ఆ సీఐని వీఆర్‌కు పంపారు. రాష్ట్రంలో పోలీసుల పనితీరు ఈ విధంగా ఉంది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

జయపాల్ కేసులో కర్నూలు ఎస్పీ, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్‌ను కోర్టుకు హాజరుకావాలని ఆదేశించిన తర్వాతే, ఈ నెల 14న పోలీసులు సంబంధిత కోర్టులో తుది నివేదిక దాఖలు చేశారని న్యాయమూర్తి పేర్కొన్నారు. కేసును మూసివేయాలని పోలీసులు భావిస్తే, ఆ విషయాన్ని కోర్టుకు తెలిపి, న్యాయస్థానం ఆమోదం పొందాలని సూచించారు.

# బీసీ రిజర్వేషన్లపై అన్ని వేళ్లూ బీజేపీ వైపే.!

- మొదటి పేజి తరువాయి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రమే అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రం నుంచి అఖిలపక్షంగా వచ్చి రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని కలుస్తామని అడిగినా అపాయింట్ మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రధాని, రాష్ట్రపతి అపాయింట్ మెంట్ ఇప్పించేందుకు బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా బీజేపీ నుంచి రాజ్యసభ ఎంపీగా కొనసాగుతున్న ఆర్ కృష్ణయ్య నిన్న మీడియాతో మాట్లాడుతూ.. తాను ఏ పార్టీలో చేరలేదని, బీసీ ఉద్య నాయకుడిగా పార్టీలే తనను చేర్చుకున్నాయని అన్నారు.

బీసీ రిజర్వేషన్ల కోసం బీజేపీపైనా ఒత్తిడి తెస్తానని కుండబద్దలు కొట్టారు. దీంతో ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల విషయంలో అందరి వేళ్లూ బీజేపీని చూపిస్తుండటం గమనార్హం.

# జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలవాలి..అభివృద్ధి జరగాలి

- మొదటి పేజి తరువాయి

ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నువ్వు గెలవాలని అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని పోవాలంటూ సూచించారు. నామినేషన్ సందర్భంగా నవీన్ యాదవ్ భారీ ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజల దృష్టిని మళ్లించేందుకే బీఆర్ఎస్ ఓట్ చోరీ అంశాన్ని ముందరేసుకుందన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, బీజేపీ ప్రజలకు ఏం చేశాయో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము

రెండేండ్లలో ఏం చేశామో చెప్తామని వివరించారు. ప్రజాభిప్రాయం మేరకే నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించినట్లు చెప్పారు. కంటోన్మెంట్ లో శ్రీ గణేశ్ ను గెలిపించినట్టుగానే జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. తెలంగాణలో ప్రజా పాలన కొనసాగుతోందని, జూబ్లీహిల్స్ ను రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతామని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. తనకుకు టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధితో జూబ్లీహిల్స్ లో

గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కాంగెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించబోతున్నారని అన్నారు. నవీన్ యాదవ్ నామినేషన్ కార్యక్రమంలో కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం సేకరణ ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

అని తన తండ్రి సూచించారని ఆయన తెలిపారు. విజయవాడలోని తాజ్ వివంత హోటల్‌లో శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన తండ్రి సూచనలు పాటిస్తున్నానని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అందర్నీ కలుపుకొని పనిచేస్తున్న మిల్లర్లకు అండగా ఉంటానని తెలిపారు.ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి నాదెండ్ల ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఈ నెల 27 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 నుంచి 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పలు సంస్కరణలు తీసుకొచ్చినట్లు నాదెండ్ల తెలిపారు. ఇకపై వాట్సాప్ ద్వారా కేవలం 'హాయ్' అని సందేశం పంపితే చాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలయ్యేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలను కాగితరహితంగా మార్చే దిశగా అడుగులు వేస్తున్నట్లు వివరించారు.గత ప్రభుత్వం మిల్లర్లకు చెల్లించాల్సిన రూ. 1,674 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం తీర్చిందని, అలాగే మిల్లర్లకు ఇవ్వాల్సిన రూ. 763 కోట్లను కూడా చెల్లించి పారదర్శకతను నిరూపించుకున్నామని నాదెండ్ల పేర్కొన్నారు. బ్యాంక్ గ్యారెంటీల నిష్పత్తిని 1:2గా నిర్ణయించామని, దీని కోసం 35 బ్యాంకుల సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు.తేమ శాతం కొలిచే యంత్రాలు, నాణ్యమైన గోనె సంచులు, రవాణా సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని మిల్లర్లకు మంత్రి సూచించారు. పీడీఎస్ బియ్యం స్మగ్లింగ్‌ను అరికట్టడంలో ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. వ్యవస్థను గౌరవిస్తూ, రైతు సంక్షేమం కోసం అందరం కలిసికట్టుగా మార్పు కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు.

ఈ సీజన్‌లో ధాన్యం సేకరణ కోసం 3013 రైతు సేవా కేంద్రాలు, 2061 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, మొత్తం 10,700 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ ప్రతినిధులకు ముందుగానే మంత్రి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు..పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ధాన్యం సేకరణ వివరించారు. సివిల్ సప్లై కార్పొరేషన్ వీసీ %డ% ఎండీ ఢిల్లీ రావు మాట్లాడుతూ ఈరోజు జాయిన్ అయిన నేను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశంలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందన్నారు. 2024-2025 సంవత్సరం ధాన్యం కొనుగోలు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చిందన్నారు.సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, ఎఫ్ సీఐ జీఎం విజయ్ కుమార్ యాదవ్ ప్రసంగించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వల్లూరి సూరి ప్రకాశ్ రావు కోశాధికారి రంగయ్య నాయుడు మరియు 26 జిల్లాల రైస్ మిల్లర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేశీయ రక్షణ రంగంలో కొత్త శకం.. నాసిక్‌లోనూ తేజస్ జెట్ల తయారీ

-మొదటిపేజీ తరువాయి

మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో ఈ యుద్ధ విమానం ఆకాశంలోకి ఎగిరి తన సత్తాను చాటింది.మహారాష్ట్రలోని నాసిక్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ఈ మూడో ఉత్పత్తి కేంద్రాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తేజస్ విమానం చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఎయిర్‌బేస్‌లో ఈ యుద్ధ విమానానికి జల ఫిరంగులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తేజస్‌తో పాటు హెచ్‌టీటీ-40, సుఖోయ్-30 ఎంకేఐ ఫైటర్ జెట్లు కూడా తమ విన్యాసాలను ప్రదర్శించాయి.బెంగళూరులోని రెండు కేంద్రాల తర్వాత ఇప్పుడు నాసిక్‌లోనూ తేజస్ ఉత్పత్తి ప్రారంభమైంది. ఈ కొత్త కేంద్రంలో ఏటా ఎనిమిది యుద్ధ విమానాలను తయారు చేయనున్నారు. అయితే, ఈ విమానాన్ని భారత వాయుసేన (ఐఏఎఫ్)కు అప్పగించడానికి మరికొంత సమయం పడుతుందని అధికారులు తెలిపారు. రాడార్, ఆయుధ సమీకరణకు సంబంధించిన కీలక పరీక్షలు పూర్తయ్యాకే దీనిని వాయుసేన అమ్ములపొదిలోకి చేర్చనున్నారు.ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, హాల్ దేశ రక్షణ శక్తికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. "తేజస్, సుఖోయ్-30, హెచ్‌టీటీ-40 విమానాల విన్యాసాలు చూస్తుంటే నా హృదయం గర్వంతో ఉప్పొంగింది. ఇది మనం సాధించిన స్వావలంబనకు నిజమైన నిదర్శనం" అని ఆయన కొనియాడారు.తేజస్ ఎంకే1ఏ యుద్ధ విమానాలను కొనుగోలు చేసేందుకు చాలా దేశాలు ఆసక్తి చూపుతున్నాయని హాల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డీకే సునీల్ తెలిపారు. కొన్ని దేశాలతో చర్చలు ప్రాథమిక దశలో ఉన్నాయన్నారు. నాసిక్‌లో రెండేళ్ల లోపే తొలి విమానాన్ని సిద్ధం చేశామని, 2032-33 నాటికి 180 యుద్ధ విమానాలను తయారు చేయాలనే లక్ష్యంతో ఉన్నామని ఆయన వివరించారు.

## నేడు బీసీ ఐకాస రాష్ట్ర బంద్

-మొదటిపేజీ తరువాయి

ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించగా.. మేధావులు సంఘీభావం తెలిపారు. ఆర్టీసీ బస్సులు బయటకు రానీయకుండా నిలువరించడం, డిపోల ముందు ధర్నాలు, జాతీయ రహదారుల దిగ్బంధం, టోల్‌ప్లాజాల వద్ద నిరసనలు చేపట్టనున్నట్లు ఐకాస తెలిపింది. దుకాణాలు, పెట్రోల్ బంకులు, ఇతర వ్యాపారాలవారంతా బంద్‌లో పాల్గొని మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రజలు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని కోరింది. బీసీల ఆకాంక్ష దిల్లీకి వినిపించేలా బంద్ నిర్వహిస్తామని ఐకాస ప్రతినిధులు వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు మూసివేయాలని కోరారు. అయితే, ఈ బంద్ నుంచి అంబులెన్సులు, ఆసుపత్రులు, ఇతర అత్యవసర సర్వీసులకు మినహాయింపు ఉంటుందని చెప్పారు. బంద్‌ను విజయవంతం చేయాలని.. బీసీ మేధావులు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు ఎక్కడికక్కడ నిరసన తెలపాలని ఐకాస వర్కింగ్ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ కోరారు. కొన్ని విద్యాసంస్థలు బంద్ నేపథ్యంలో ముందస్తుగా సెలవు ప్రకటించాయి.

**అందరూ సహకరించాలి: ఆర్.కృష్ణయ్య**

: 'బీసీల న్యాయమైన ఆకాంక్షలకు ఏర్పడ్డ అడ్డంకులను నిరసిస్తూ శనివారం రాష్ట్ర బంద్ నిర్వహిస్తున్నాం. ఇది ఎవ్వరికీ వ్యతిరేకం కాదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని బంద్ ప్రశాంత వాతావరణంలో విజయవంతమయ్యేందుకు విద్యా, వాణిజ్య, వ్యాపార సంస్థలు సహకరించాలి. ఒక్క మెడికల్ షాపులు మినహా మరేవీ తెరవొద్దు' అని బీసీ ఐకాస ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. పోలీసు అధికారులు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. శుక్రవారం బీసీ ఐకాస వైస్ ఛైర్మన్ వీజీఆర్ నారగోని, సమన్వయకర్త గుజ్జ కృష్ణల అధ్యక్షతన బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. తెల్లవారుజామున 4 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బంద్ చేపడుతున్నామని తెలిపారు.

## వైన్స్ షాపు టెండర్లకు ఒక్కరోజే 25 వేల దరఖాస్తులు

-మొదటిపేజీ తరువాయి

ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనాలు వేస్తున్నారు. పోయినేడాది కూడా ఇదే తరహాలో చివరి రెండు రోజుల్లోనే 60 వేలకు పైగా దరఖాస్తులు రావడంతో, ఈసారి కూడా చివరి నిమిషంలో దరఖాస్తుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది.దరఖాస్తుల గడువు పెంచు తారని జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు ఎక్సైజ్

అధికారులు. అక్టోబర్ 21, 22న డ్రా కోసం అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నట్టు చెప్పారు. 23న కలెక్టర్ల సమక్షంలో మద్యం షాపుల డ్రా యథాతథంగా కొనసాగుతుందన్నారు.

## రేవంత్ రెడ్డి గన్ కల్చర్ తీసుకువచ్చారు.. వ్యాపారవేత్తలకు తుపాకులు చూపించి బెదిరిస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

వసూళ్లకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. గతంలో కేటీఆర్ వర్షంలో సైతం టెక్ మహీంద్ర సీఈవో గుర్నానీకి గొడుగు పట్టి పెట్టుబడులను ఆహ్వానించిన చరిత్ర తమదని గుర్తు చేశారు. తెలంగాణలో పెట్టుబడులు తగ్గిపోయాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రభుత్వ విజయోత్సవాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ చెబుతోందని, అయితే తుపాకులు పెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడినందుకు ఈ ఉత్సవాలు చేస్తున్నారా అని హరీశ్ రావు ప్రశ్నించారు. కాంట్రాక్టుల కోసం మంత్రివర్గ సమావేశంలో మంత్రులు కొట్లాడుకుంటున్నారని, వారి మధ్య తగాదాలు పెరిగి రోజూ వీధిన పడి పరువు తీస్తున్నందుకు విజయోత్సవాలు జరుపుకుంటున్నారా అని ఆయన ధ్వజమెత్తారు.ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, ప్రాజెక్టులు కట్టలేదని, పైగా ఉన్న పథకాలను రద్దు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అందుకే విజయోత్సవాలు జరుపుకుంటున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు, పారిశ్రామికవేత్తలకు, సినీ పరిశ్రమ పెద్దలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, పేదలకు ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణను సాధించి, పదేళ్లు అద్భుతంగా పాలించిన తమ పార్టీకి రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ తలుపులు ప్రతి ఒక్కరికీ తెరిచే ఉంటాయని ఆయన అన్నారు.

డీజీపీ శివధర్ రెడ్డి ఖాకీ బుక్?లో మంత్రులకు ప్రత్యేక నిబంధనలు ఉన్నాయా అని హరీశ్ రావు ప్రశ్నించారు. తెలంగాణలో పింక్ బుక్, రెడ్ బుక్, బ్లూ బుక్ లేవని డీజీపీ ఇటీవల చెప్పారని, కానీ స్వయంగా మంత్రి కుటుంబ సభ్యులే ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. సామాజిక మాధ్యమాల్లో రీట్వీట్ చేస్తేనే రాత్రికి రాత్రి అరెస్టు చేస్తున్నారని విమర్శించారు. కొంతమంది తుపాకులు పట్టుకుని తిరుగుతుంటే డీజీపీకి కనిపించడం లేదా అని నిలదీశారు.

తెలంగాణలో మంత్రుల పంచాయితులను పరిష్కరించేందుకు మంత్రివర్గ సమావేశాలు నిర్వహిస్తున్నారని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. కమీషన్ కోసం ఒకరు, కాంట్రాక్టుల కోసం మరొకరు, వాటాల కోసం మరొకరు, అక్రమ వసూళ్ల కోసం, కబ్జాల కోసం మంత్రులు వర్గాలుగా విడిపోయారని ఆయన ఆరోపించారు. మంత్రివర్గ సమావేశం దండుపాళ్యం ముఠాలా మారిపోయిందని ఆయన విమర్శించారు. గత కొన్ని రోజులుగా మంత్రుల మధ్య తగాదాలే చూస్తున్నామని, పాలన గాలికి వదిలేశారని ఆయన అన్నారు.

# ప్రియాంక వెటర్నరీ గొర్ల మందుల షాపు ప్రారంభోత్సవం.

షాపు ఓనర్ ఎమ్మే లక్ష్మయ్య పావని దంపతులు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 17.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని కురుమ సంఘం భవనంలో ఎమ్మే లక్ష్మయ్య పావని దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రియాంక వెటర్నరీ షాపును శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ మా షాపు వద్ద పశువులకు గొర్లకు అవసరమైన మందులు సరసమైన ధరలకు లభిస్తాయని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మే లింగస్వామి ఏమే శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య ఎమ్మే పెద్ద లక్ష్మయ్య దేశ బోయిన సూర్యనారాయణ యాదవ్ బుగ్గ బీరప్ప జక్క జంగారెడ్డి సుంకోజు చంద్రమౌళి కొండూరి భాస్కర్ బత్తిని సత్యనారాయణ మైసొల్ల లక్ష్మీనర్స్ ములుపోజు వెంకటేశం వాసు ఉలిపే మల్లేశం తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం వేసిన లీవ్ పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడం బీసీలు హక్కులను కోల్పోవడమే.

- జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలి.
- కాంగ్రెస్ రాష్ట్ర ఓబీసీ సెల్ దేగల.



సీకే వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 17. యాదాద్రి: వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం మాట్లాడుతు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై హైకోర్టులో స్టే విధించిగా రాష్ట్ర ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానము సుప్రీంకోర్టులో లీవ్ పిటిషన్ వేయగా సుప్రీంకోర్టు ధర్మసానము లీవ్ పిటిషన్ కొట్టివేయడం బీసీల హక్కులను కాలరాయడమేనని టీపీసీసీ ఓబీసీ సెల్ నాయకుడు దేగల అంజయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు దేశ జనాభాలో ఎంత శాతం వారికీ అంత శాతం హక్కులు రావాల్సి ఉందని బీజేపీ ప్రభుత్వం కావాలనే ద్వంద నీతితో బిసిలకు 42% రిజర్వేషన్ అమలుకకుండా కుట్రలు పన్నుతున్నది అని విమర్శించారు బీసీల రిజర్వేషన్ అమలు పై స్టే విధించడం బీసీల మనోభావాలను దెబ్బతీయడమే అని అన్నారు బేషరతుగా బీసీలకు 42% రిజర్వేషన్ అమలుకై పార్లమెంట్లో చట్టం తీసుకొచ్చి శాశ్వతముగా అమలు చేయాలి అని కోరారు

# దాన్యం,పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చెయ్యాలి.

- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్.




సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 17.
వలిగొండ మండల కేంద్రంలో ధాన్యంతో పాటు పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనాయని విమర్శించారు.పంటలకు గిట్టుబాటు ధరలు,బోనస్ డబ్బులు,ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు,ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నాయని విమర్శించ్చారు.
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన రెండులక్షల రైతు రుణమాఫి సంపూర్ణంగా అమలు చేయకపోవడంతో పాటు వరి ధాన్యం క్వింటాలుకు ?500 లు బోనస్ ఇస్తామని నేటికీ ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక వైపు ధాన్యం,మరోవైపు పత్తిపంట చేతికోస్తుండటంతో అమ్ముకునేందుకు ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అదునుగా భావించిన దళారులు రైతులనుండి అందినకాడికి దోచుకుంటున్నారు.రైతుల ఇబ్బందులను ప్రభుత్వం అర్ధం చేసుకొని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన గిట్టుబాటు ధరలు చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# పత్రికా స్వేచ్ఛపై వేధింపులు తగదు...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 17, ప్రజల తరపున పోరాడుతున్న ప్రముఖ పత్రిక ఎడిటర్ పై గొంతు నొక్కడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో సారి పోలీసులు ద్వారా ప్రయత్నించింది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కల్తీ మద్యం పై ప్రముఖ పత్రికలో ప్రచురిమైన వార్తకు సంబంధించి గడిచిన ఐదు రోజుల్లో మూడు సార్లు ప్రముఖ పత్రిక ఎడిటర్ ఆర్. ధనుంజయ రెడ్డి కి నోటీసులు అందజేయడానికి ఏకంగా హైదరాబాద్ లోని ప్రధాన కార్యాలయం కు వెళ్లి మరి నోటీసులు ఇచ్చారు. ఇలా సాక్షి యాజమాన్యం తో పాటు ఎడిటర్ ధనుంజయ రెడ్డిని, ప్రముఖ పత్రిక సంస్థ లో పనిచేస్తున్న విలేకర్ల పై ఏపీ ప్రభుత్వం కక్ష కట్టి వ్యవహరిస్తున్న తీరుకు నిరసనలో భాగంగా శుక్రవారం భద్రాచలం పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో భద్రాచలం కు చెందిన వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రముఖ పత్రికతో పాటు ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తి వేయాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వార్త సోర్స్ గొప్యతను కాపాడాలని, జర్నలిస్టుల హక్కులను కాపాడాలని నిరసనలు తెలిపి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ అఫ్ భద్రాచలం అధ్యక్షులు, తెలంగాణ ఐజేయూ కమిటీ సభ్యులు బీ.వీ రమణా రెడ్డి, జిల్లా కార్యదర్శి ఆనంద్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి అకారణంగా వేధింపులకు గురిచేస్తూ సాక్షి కార్యాలయా ల్లోకి జొరబడుతూ దౌర్జన్యానికి పాల్పడటాన్ని జర్నలిస్టుల లోకమంతా ఏకగ్రీవంగా ఖండిస్తున్నదని, ఇలాంటి సంఘటనలు పట్టిక స్వేచ్ఛ కు గొడ్డలి పెట్టులాంటిదని, ఎడిటర్ స్థాయి వ్యక్తిని నిర్బంధించటం, ఆయన పై ఒత్తిడి తీసుకొనిరావడం, కేసులు పెట్టడం, నోటీసులకు సంబంధించిన వివరణ ఇచ్చే సమయం కూడా ఇవ్వకుండా కక్షపూరితంగా వ్యవహరించడం చాలా దారుణం అని, ప్రతి ఒక్క జర్నలిస్ట్ దీని పై స్పందించి, అందరూ ఐక్యంగా ఎదుర్కోవాలి, పత్రికా స్వేచ్ఛకు ఉన్నటువంటి నిబంధనలు కూడా కాలరాస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ధనుంజయ రెడ్డి పై పెట్టిన కేసులను వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేసీ, భద్రాచలం సబ్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమం లో ప్రింట్ మీడియా జర్నలిస్టులు ప్రముఖ పత్రిక జిల్లా బ్యూరో కృష్ణ గోవింద్, భద్రాచలం సాక్షి ఆర్సీ జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుద్దుకూరి జ్ఞానేందర్, సత్యానంద్, దిలీప్,దుర్గా ప్రసాద్ రెడ్డి, బొల్లె రాంబాబు, విజయ్, రంజిత్ నాయక్, బండారి మహేష్ ,కాటా సత్యం, మురళి, రవికుమార్, సాయి కౌశిక్, జీవన్ శివ, సతీష్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈశ్వర్, ప్రసాద్ యాదవ్, ప్రేమ్, నాగేశ్వరరావు, జగన్, ప్రదీప్, పాకాల శివ గౌడ్, శేఖర్, తో పాటు కరకు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దళితుని పై దాడులు సరికాదు



ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రామస్వామి

అక్టోబర్ 17 (సీ కే న్యూస్) చేగుంట /
చేగుంట మండలం.. తహసీల్దార్ కార్యాలయం.
సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి,ఆర్ గవాయి పైన జరిగిన దాడిని ఖండిస్తున్నాము.
సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి దళితుడు కావడం వల్లే ఈ దాడి జరిగింది.
కొలుపుల రామస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షులు
తక్షణమే ఢిల్లీ పోలీసులు స్పందించి చట్టపరంగా కేసులు నమోదు చేసి నిందితులను శిక్షించాలని డిమాండ్.
సి జె గవాయి మీద జరిగిన దాడికి నిరసన తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా.
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు.
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ ఈరోజు చేగుంట మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎం ఆర్ పి ఎస్ చేగుంట మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ మాట్లాడుతూ దళితులు ఉన్నత స్థానంలో కూర్చోవడం కొంతమంది అగ్రకులాలకు గిట్టడం లేదు అందుకే ఈ దాడికి పాల్పడ్డారు ఇది చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి కాదు యావత్తు న్యాయ వ్యవస్థ, దళిత సమాజంపై జరిగిన దాడిగా భావించుకుంటాం అన్నిటికన్నా భారత రాజ్యాంగ మీద దాడి జరుగుతుంది ఈ ఇలాంటి ఘటన పునరావతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు అనంతరం చేగుంట మండల తహసీల్దార్ కార్యలయం అర్ఐ జై బారత్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ. కోషద్దికారి బక్క సాయిబాబా మాదిగ.యపార్ల నర్సింలు. పోట్టి గణేష్. పట్నం అశోక్.బైరి సత్యం తదితరులు పాల్గొన్నారు...

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం మోసం.

- బీసీ బంద్ కు బీజేపీ మద్దతు...
- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజ ధర్మ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 17, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా రావు ఒక ప్రకటనలో మాట్లాడుతూ – బీసీ రిజర్వేషన్ల విషయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తగిన రిజర్వేషన్లు ఇవ్వకుండా, కేవలం జీవోల పేరుతో కాలయాపన చేస్తూ ప్రభుత్వం హక్కులను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. హైకోర్టు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను నిలిపివేయడం వల్ల, ప్రభుత్వం ఇప్పుడు న్యాయ స్థానాల పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పారదర్శకంగా, ట్రిపుల్ టెస్ట్ ప్రమాణాల ప్రకారం అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.
బీసీ హక్కుల కోసం బీజేపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, రేపు బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర బంద్ కు భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. బీసీ సమాజం ఐక్యంగా బంద్ ను విజయవంతం చేసి ప్రభుత్వ నిర్లక్ష్యానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడే కాంగ్రెస్ ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్...



రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి,( సాయి కౌశిక్),అక్టోబర్ 17,ఈనెల 18వ తేదీన బీసీ జేఏసీ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ శ్రేణులు కదలి రావాలని కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మేని ఫెస్టోలో ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడే ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్ రూపుదిద్దిందని. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు తీర్మానించిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దీనిని వ్యతిరేకించిందని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఈ నెల 18 వ తేదీన తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిందని పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మద్దతు ప్రకటించారని కొత్తగూడెం నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు బంద్ ను విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొత్వాల అన్నారు.ఈ సమావేశంలో మాజీ జడ్పీటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి, చింతా నాగరాజు, ఉండేటి శాంతి వర్ధన్,ఎస్.కె చాంద్ పాషా,డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను,ఎస్.కె గద్దర్ భాషా, కటుకూరి శేఖర్ బాబు,బట్టు ప్రవీణ్, బట్టు వీరు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వేసిన లీవ్ పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేయడం బీసీల హక్కులను కాలరాయడమే

- పెద్దగోని మౌనిక గౌడ్



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) అక్టోబర్ 17:బీసీలకు 42% శాతం రిజర్వేషన్ అమలుకై హైకోర్టులో స్టే విధించగా రాష్ట్ర ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో లీవ్ పిటిషన్ వేయగా సుప్రీంకోర్టు ధర్మాసనం లీవ్ పిటిషన్ కొట్టివేయడం బీసీల హక్కులను కాల రాయడమేనని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జ్ పెద్దగోని మౌనిక గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మౌనిక గౌడ్ మాట్లాడుతూ బీసీలు దేశ జనాభాలో ఎంత శాతం ఉంటే వారికి అంత శాతం హక్కులు రావలసి ఉందని, బిజెపి ప్రభుత్వం కావాలనే ద్వంద నీతితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై పార్లమెంట్లో చట్టం తీసుకొచ్చి శాశ్వతంగా అమలు చేయాలని మౌనిక గౌడ్ డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు దర్వాజ్ ఎత్తే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో శ్రీనివాసరావు



సీ కె న్యూస్ చింతకాని ప్రతినిధి.గాంధీనగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు పెనుగొండ అరుణ ప్రసాదు ఇంటికి దర్వాజా ఎత్తే కార్యక్రమం ఈ కార్యక్రమంలో చింతకాని మండల ఎంపీడీవో శ్రీనివాస రావు గ్రామ సెక్రెటరీ రవి ప్రసాద్ మాజీ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెనుగొండ వెంకన్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఓర్సు వీరభద్రం మండల కాంగ్రెస్ నాయకులు కూరపాటి రాము గోగుల శ్రీను మిలటరీ రిటైర్డ్ సైనికులు గునిగంటి వీరస్వామి రామ్మూర్తి చారి బూరుగడ్డ త్రివేందర్ పంచాయతీ కార్మికులు ఇందిరామ లబ్ధిదారులు తదితరులు గ్రామ నాయకులు పాల్గొన్నారు

# బిసి రిజర్వేషన్ల అమలులో అడ్డంకులు సృష్టిస్తున్న కేంద్రం...

- 42 శాతం రిజర్వేషన్ల అమలుతోనే బిసిలకు సముచిత న్యాయం...
- 18 న జరిగే 'బంద్'తో కేంద్రం దిగిరావాలి...
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా..
- సిపిఐ జిల్లా కార్యాయం 'శేషగిరి భవన్'లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 17,** రాజకీయ పరమైన వక్రబుద్ధితోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 42శాతం బిసి రిజర్వేషన్ల బిల్లు అమలు లో అడ్డంకులు సృష్టిస్తోందని, దీన్ని తెలంగాణ సమాజం తిప్పికొట్టి కేంద్రానికి బుద్ది చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపు నిచ్చారు. రాష్ట్ర బిసి జేఏసీ పిలుపుమేరకు 18న జరగనున్న బంద్ జయప్రదం చేయాలనీ,బంద్ విజయవంతం కోసం చేపట్టాల్సిన కర్తవ్యాల పై రాజకీయ పక్షాలు, బిసి, సామాజిక, జర్నలిస్టు, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరి భవన్'లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ బిసి వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తేనే వారికి సముచిత న్యాయం జరుగుతుందని, దీనిపై రాష్ట్ర సభల్లో ఆమోదం చేసి పంపితే బిల్లుకు ఆమోదం లభించకుండా కేంద్రం కుట్ర చేస్తోందని విమర్శించారు. తెలంగాణ చట్టసభలు, రాష్ట్ర ప్రజలు సంపూర్ణంగా మద్దతు తెలుపుతుంటే కేంద్రానికి వచ్చిన ఇబ్బందేమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో బిసి వర్గాల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ వారికి సామజిక, ఆర్ధిక, రాజకీయ ప్రతినిధ్యంలో తీరని అన్యాయం జరుగుతోందని, అక్కడి ప్రజల ఆకాంక్షలను, మనోభావాలను కేంద్రం గుర్తించకుండా బిసి వర్గాల హక్కులను కాలరాసేవిధంగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం స్పందించి బిల్లు ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాల ద్వారా కేంద్రానికి కునుకులేకుండా చేస్తామని హెచ్చరించారు. 18న జరిగే బందు, నిరసన ఉద్యమాల ద్వారా కేంద్రానికి తెలంగాణ ప్రజల ఐక్యతను, పోరాట సత్తాను చవిచూపించాలని పిలుపునిచ్చారు. దీటి లక్ష్మీపతి అధ్యక్షత జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో విపక్ష పార్టీలు, బిసి, మైనార్టీ, సామజిక, జర్నలిస్టు సంఘాల నాయకులు కంచర్ల జమలయ్య, గొల్లపల్లి దయానంద్, రజాక్, అనుదీప్, కాసుల వెంకట్, వంగ వెంకట్, మద్దెల శివకుమార్, జక్కుల రాములు, యూసుఫ్, అబిద్, కురుమెళ్ళ శంకర్, భూపతి శ్రీను, కోడి లింగయ్య, డి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# స్కాన్ సెంటర్స్ తప్పనిసరిగా పీసీపీఎండీ యాక్ట్ క్రింద నమోదు చేసుకోవాలీ.

- డా. జయలక్ష్మి డీఎం హెచ్ ఓ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 17,** జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. ఎస్. జయలక్ష్మీ ఆదేశానుసారం,జిల్లాలోని ప్రైవేట్ హాస్పిటల్స్ లాబొరేటరీల ప్రతినిధులకు ఐహీప్ ఆన్లైన్ పోర్టల్ పై శిక్షణ తరగతులు నిర్వహించ బడినాయి. ఈ కార్యక్రమం లో డా. జయలక్ష్మీ డీఎం హెచ్ ఓ మాట్లాడుతూ ఐహీప్ ఐ పి వ్యవస్థ ప్రాముఖ్యతను వివరించారు. ఐహీప్ ఐ పీ లో ఫార్మ్'ఎల్'పి వివరాలను ప్రతిరోజూ ఆన్లైన్లో నమోదు చేయాలని, కేసులు లేనట్లయితే నిల్ రిపోర్ట్ సమర్పించాల్సిందిగా సూచించారు. లేని యెడల క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని దీని ద్వారా జిల్లాలో ఏ ఏ ప్రాంతాల్లో వ్యాధులు ఉధృవిస్తున్నాయో తెలుసుకుని తగు జాగ్రత్త చర్యలు తీసుకోవచ్చని తెలిపారు.అలాగే, క్లీనికల్ ఎస్టాబ్లిషమెంట్ యాక్ట్ ప్రకారం ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ లాబొరేటరీ తప్పనిసరిగా నమోదు చేసుకొని, ఆ సర్టిఫికెట్లు రేట్ల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాల్సిందిగా ఆదేశించారు. ఎంటీపీ గైడులైన్స్ ప్రకారం గైనకాలజిస్ట్లతో మాత్రమే ఎంటిపి చేయాలని, అన్ని స్కాన్ సెంటర్స్ తప్పనిసరిగా పీసీపీఎండీ యాక్ట్ క్రింద నమోదు చేసుకోవాలని సూచించారు.రోగుల కోసం మేల్%ు% ఫిమేల్ టాయిలెట్స్ , తదితర అవసరమైన సౌకర్యాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా.సైదులు అడిషనల్ డీఎం హెచ్ ఓ మాట్లాడుతూ, గైడ్లైన్స్ ప్రకారం అన్ని ఫెసిలిటీలకు సంబంధించిన రిజిస్టర్స్ పూర్తి స్థాయిలో మెయింటైన్ చేయాలని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డా. పుల్లారెడ్డి , ఐడీఎస్పీ ఇమ్మాన్యుయేల్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక %ు%విద్యుత్, ప్రణాళిక. శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు రైల్వే కాలనీ గ్రామ పంచాయతీ భవనం కొరకు 20 లక్షల రూపాయల నిధులతో మంజూరైన పంచాయతీ భవనానికి మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ %ు% మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో... పంచాయతీ శాఖ ఏ ఈ రఘు, గ్రామ సెక్రెటరీ ఉపేందర్,రైల్వే కాలనీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి శేషగిరిరావు, నాగులవంచ గ్రామ శాఖ అధ్యక్షులు కంభం వీరభద్రం,సిపిఎం గ్రామ కార్యదర్శి బండి నరేష్,%వఞ% వార్డ్ సభ్యులు గంధం వెంకటరత్నం, గంట నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# సిజెఐ పై జరిగిన దాడికీ నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



- గంగారపు శ్రీనివాస్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి

**సి కె న్యూస్ అక్టోబర్ శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పైన దాడి చేసిన రాకేష్ కిషోర్ పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి , అనుబంధ సంఘాల మండల ఇన్చార్జ్ శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు.

ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి , అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల ఇన్చార్జి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ జస్టిస్ బి ఆర్ గావాయ్ మీద కోర్టులో జరిగిన దాడిని కేవలం అది ఆయన మీద జరిగిన దాడిగా కాకుండా యావత్తు భారతదేశంలో ఉన్న దళితుల మీద జరిగిన దాడిగా భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా ఈ భారత దేశ న్యాయ వ్యవస్థ మీద జరిగిన దాడిగా చూస్తున్నట్టు ఆయన తెలిపారు. సిజెఐ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే లాయర్ కుల దురాహంకారంతోనే దాడి చేశాడని అది వ్యక్తిగత కక్షతోనే దాడి చేశాడని అర్థమవుతుందని అన్నారు. దానికి ఉదాహరణగా జస్టిస్ గవాయి గారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయిన తర్వాత ఎస్సీ ఎస్టీ బీసీలకు అనుకూలంగా మాట్లాడటానికి సుప్రీంకోర్టు మొదలుకుంటే జిల్లా కోర్టుల వరకు ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు ఉండాలని ఆయన పలుమార్లు మాట్లాడడాన్ని జీర్ణించుకోలేకనే అగ్రకులాలలోని కొంతమంది న్యాయవాదులు ఇలా కుల దురాహంకారంతో దాడులకు తెగపడ్డారని ఇది ఒక ఉదాహరణగా మనం చెప్పుకోవచ్చని. దేవుడు విషయంలోనే గవాయి తప్పుగా మాట్లాడారని అంటున్న లాయర్ అదే సుప్రీంకోర్టులో రామ మందిరం విషయంలో ఆనాడు తీర్పునిచ్చే న్యాయమూర్తులలో నలుగురు ఏ ధర్మం గురించి అయితే చెబుతున్నారో ఆ ధర్మంను అనుసరించే వారే అప్పుడు న్యాయమూర్తులుగా ఉన్నారని అప్పుడు రాముడు ఇక్కడే జన్మించాడా అందుకు తగిన ఆధారాలు ఉన్నాయ ... ? అని ఆ యొక్క న్యాయమూర్తులు అడిగినప్పుడు అది కూడా దేవుడి విషయమే కాబట్టి మరి అప్పుడు ఎందుకు రామ మందిరం విషయంలో వాదించే లాయర్లు ఆ న్యాయవాదుల మీద దాడి చేయలేదో ఇప్పుడు మాత్రమే గవాయి మీద దాడి ఎందుకు చేశారో సమాజంలో ఉన్న దళితులందరూ మేధావులందరూ గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఈ కుల దురాహంకారాలు మానుకొని దళితుల మీద దాడులు చేసుడు మానుకోవాలని హితవు పలికారు.

ఇప్పటికైనా ఇలాంటి దాడులు ఆపకపోతే భవిష్యత్తులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశంలో ఉన్న దళితులను అందర్నీ ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు.

అనంతరం సుప్రీంకోర్టులో సీజేఐ మీద దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండడం కోసం బలమైన చట్టాలు తేవాలని విజ్ఞప్తితో కూడిన వినతి పత్రాన్ని ధర్మసాగర్ డిప్యూటీ తహసీల్దార్ సంతోష్కి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో .ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ,ఎంఎస్పీ మండల అధ్యక్షులు ఎండి షేమిశోద్దీను, పీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ తాటికాయల అశోక్ మాదిగ,తాటికాయల శంకర్ మాదిగ,గంగారపు చేరాలు మాదిగ,ఇమ్మడి ప్రమోద్, సోంపల్లి పవన్,బొడ్డు బక్కన్న,కళ్యాణ్, కొట్టే శ్రీనివాస్,పోలవరం బాబు, హరీష్, మేకల బన్నీ, బొక్క సుదీప్, కనుకం అక్షయ్, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# చింతకాని ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసన

- సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ %దీ=% గవాయి మీద దాడిని ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం నుంచి చింతన కాని మండల తాసిల్దార్ కార్యాలయం వరకు నిరసన కార్యక్రమం
- దాడికి పాల్పడ్డ రాకేష్ కిషోర్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి: ఉపేందర్ మాదిగ





**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.**స్థానిక చింతకాని మండలం %వీ=ా% కార్యాలయం ముందు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.. ఈ కార్యక్రమం %వీ=ూా% చింతకాని మండల అధ్యక్షులు చిర్ర ఉపెందర్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా %వీ=ూా% ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ అక్టోబర్ 7న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గబాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డాడు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది ఈ దాడి ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగ మీద జరిగిన దాడిగానే ఉన్నది ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేసింది దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి అందుకే అహం పూరితంగా ఈ దాడికి తెగబడ్డారు దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలనిఅన్నారు ... ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు చిర్ర ఉపేందర్ మాట్లాడుతూ దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని అందుకోసం సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజాస్వామిక దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జిలను దర్యాప్తు కోసం నియమించాలని ఇలాంటి ఘటనలు ఉన్నత న్యాయవ్యవస్థలో పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది అనంతరం %వీ=ా% కి వినతి పత్రం అందజేయడం జరిగింది.

**ఈ కార్యక్రమంలో...**

%మీ=ా% మండల అధ్యక్షులు కట్ట వెంకటేశ్వర్లు( ఎరుకల) ఎంఎస్పి సీనియర్ నాయకులు జగ్జీవన్ రావ్ , శెట్టి పోగు నాగరాజు , ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు గుండ్ల రాంబాబు , హరికృష్ణ , రాజేష్, మధు, లవ్ కుమార్, కోటి, నాగరాజు పాల్గొన్నారు..

# రేపు (18న) జరిగే రాష్ట్ర బంద్ కి సబ్బండా వర్గాల ప్రజలు సహకరించాలి.

యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 17.** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జినుకల కృష్ణ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్ లో చట్టంలి చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ కిలి

వాణిజ్య వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు, అన్ని వర్గాల ప్రజలు సహకరించి,

బీసీ ప్రజల న్యాయమైన డిమాండ్ కి మద్దతు ఇవ్వాలని పిలుపు నిచ్చారు .

రాజకీయ,విద్య,ఉద్యోగ అవకాశాలలో వెనుకబడిన తరగతుల వారికి జనాభాలి ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలోలి ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లును పార్లమెంట్లో వెంటనే చట్టం చేసి అమలు చేయాలనీ డిమాండ్ చేసారు.లి కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ ల అమలు కొరకు చిత్త శుద్ధి తో పనిచేయాలని,బీజేపీ రాష్ట్రము లో బీసీ బిల్లు కి మద్దతు ఇస్తూ కేంద్రలి ప్రభుత్వం లో వ్యతిరికిస్తూ ద్వందా వైఖరి అవలంబిస్తుందని,లి

బీసీ ప్రజల నోట్లో మట్టి కొడుతుందని అన్నారు.తెలంగాణ గడ్డ కి పోరాటాలు కొత్త కాదు అని సాయుధలి రైతంగా పోరాటం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం స్ఫూర్తితో సబ్బండాలి వర్గాల ప్రజల సహకారం తో పోరాడి బీసీ రిజర్వేషన్ అమలు సాధించుకుందామని మీడియాతో మాట్లాడినారు.

# మధిర నియోజకవర్గం లో పలు మండలాల్లో పర్యటించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

మొదటిగా కోమట్లగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ వేముల నర్సయ్య మరియు లచ్చిరెడ్డి ను పరామర్శించారు

అనంతరం ప్రొద్దుటూరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ తుళ్లూరు స్వామి మనుమళ్ల పంచ కట్టు వేడుకకు హాజరైనారు.

అనంతరం రామాపురం గ్రామంలో సిపియం నాయకులు గుడిపూడి వెంకటేశ్వర రావు తండ్రి మరణించినందున వారి కుటుంబాన్ని పరామర్శించటం జరిగింది.


అనంతరం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన పాస్టర్ ఆగమని ప్రకాష్ భార్య మరియు ఇద్దరు పిల్లలు ప్రమాదంలో మరణించగా వారిని పరామర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చింతకాని మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావు, మాజీ రైతుబంధు నాయకులు మంకెన రమేష్, మాజీ ఎంపీపీ రత్నాకర్,పార్టీ మండల నాయకులు



వంకాయలపాటి లచ్చయ్య, గద్దం శ్రీను, సామినేని అప్పారావు, బోనకల్ మండలానికి చెందిన పార ప్రసాద్, బంధం నాగేశ్వరావు, గద్దల వెంకటేశ్వర్లు,యంగలి కనకయ్య తదితర చింతకాని బోనకల్ మండలాల, సంబంధిత గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# బీసీ బంద్ కు భువనగిరి ముస్లిం జేపీసీ సంపూర్ణ మద్దతు...



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**బీసీ రిజర్వేషన్ల కోసం ఈ నెల 18న బిసి జేఏసీ తలపెట్టిన బంద్ కు భువనగిరి ముస్లిం జేఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని భువనగిరి ముస్లిం జేఏసీ నాయకులు మహమ్మద్ అతహర్ తెలిపారు.బీసీ లకు 42% రిజర్వేషన్ లు సాధించేంత వరకు బీసీ - ఈ కేటగిరి లో ఉన్న ముస్లిం లు కూడా ఈ ఉద్యమంలో పాల్గొంటారని అన్నారు. తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమం నడపాలని ప్రజలందరూ ఇందులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.








**అక్టోబర్ 17 (సి కె న్యూస్)** అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డిచట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని షీటీం ఏఎస్ఐ తులసి రామ్, ఉమేన్ కానిస్టేబుల్ చాంగు బాయి అన్నారు. సంగారెడ్డి ఎస్పీ పంకజ్ పరితోష్ ఆదేశానుసారం నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి, సీఐ శ్రీనివాసరెడ్డి, %ాఙ% లు శ్రీశైలం, మొగులయ్య ఆధ్వర్యంలో శుక్రవారం %న్త్రజఎ% లో షీటీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.విద్యార్థులకు ఫోక్సో చట్టం మీద సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించారు. ఎవరైనా వేధిస్తే పోలీసులకు సంప్రదించాలని చెప్పారు. షీ టీం విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు, ప్రతి ఒక్కరు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, డయల్ 100 లను వినియోగించుకోవాలని తెలియజేశారు.

## మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం.





సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 17.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మాందాపురం గ్రామం నాతాలగూడెం గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రారంభోత్సవం చేసినారు.

రైతులతో నేరుగా మాట్లాడినారు ఒడ్లు నాణ్యత వచ్చే విధంగా ఆరబెట్టాలని ఏ గ్రేడు రేటుకే అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని. మార్కెట్ కు సంబంధించిన మౌలిక వసతులు అన్ని మండల కేంద్రము అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సివిల్ సప్లై వారు ఏర్పాటు చేస్తారని టైం కు లారీలు వస్తాయని. భార్దని బస్తాలు ఏర్పాటు చేస్తామని దిగులుపడవద్దని మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సిబ్బంది,అగ్రికల్చర్ సిబ్బంది,పోలీస్ డిపార్ట్మెంట్, సివిల్ సప్లై జిల్లా అధికారులు బాలమణి, స్వరూపారాణి, మండల నాయకులు మాజీ ఎంపీపీ నూతి రమేషు అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కనుకల కిష్టయ్య మార్కెట్ చైర్మన్ బీమా నాయక్ జక్కజంగారెడ్డి బత్తిని సహదేవు, మాదాపురం ఐకెపి సెంటరు రైతు దంతూరి అంజయ్య గౌడ్ నాతాళ గూడెం ఐకెపి సెంటర్ రైతు శ్రీశైలం. వివోఏ. కే. కావ్య పి లలిత, నాతాలగూడెం ఐకెపి సెంటర్ సిబ్బంది వివో ఏ అధ్యక్షులు ఉదయగిరి బాలమణి కార్యదర్శి మోటి మంగమ్మ, బుక్కు కీపర్ సిహెచ్ బాలమణి, ఏబీఎన్ అంజయ్య సిసిబి బాబు రవీందర్ అశోక్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## నేడు జరుగు రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయండి.
## జిల్లా మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధ తో కూడిన 42% రిజర్వేషన్ల ను అమలు పరచడంలో కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణలోని బిజెపి పార్టీ కుట్రపూరితమైన వైఖరికి నిరసనగా నేడు తెలంగాణ రాష్ట్రంలో జరుగు అన్ని రాజకీయ పక్షాలు మరియు బీసీ ,ఎస్సీ ,ఎస్టీ కుల సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమానికి సహకరించి నేడు బ్యాంకు ను బంద్ చేయవలసిందిగా,బస్వాపురం గ్రామంలోని యూనియన్ బ్యాంక్ మేనేజర్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల వెంకటేశ్వర్లు కుక్కల గోపి సయ్యద్ షాజహాన్ తదితరులు విజ్ఞాపన పత్రం అందజేశారు

## కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు రిజర్వేషన్ 42% శాతం వెంటనే అమలు చేయాలి..... సి పి ఎం

మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్గం





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.
చింతకాని మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో... బిసి బిల్లు రిజర్వేషన్ 42% శాతం కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం ఈ కార్యక్రమంలో. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచబంటి రాము సీనియర్ నాయకులు వత్సవాయి జానకి రాములు గడ్డం కోటేశ్వరావు రౌతు అప్పారావు గడ్డం రమణ నక్కన బోయిన శాంతారావు లింగం కోటి మడుపల్లి కిరణ్ బాబు కిలారి కిరణ్ జల్లేపల్లి పుల్లయ్య లింగం ప్రభాకర్ సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పెద్ద పెండ్యాల గ్రామంలో లో భార్య చేతిలో భర్త హతం

సి కె న్యూస్ అక్టోబర్ 17 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్
పెద్దపెండ్యాల గ్రామానికి చెందిన రాజారపు . వెంకటయ్య, తండ్రి: ముత్తయ్య, వయస్సు: 65స,, కులం: మాదిగ అను వ్యక్తి తన కుమారుడైన రాజారపు . అశోక్, వయస్సు: 33స,, ను తన కోడలైన రాజారపు తాటి యాదలక్ష్మి ఈనెల 16న చంపినదని దరఖాస్తు ఇవ్వగా ధర్మసాగర్ పోలీస్ వారు కేసు నమోదు చేసి, నేరస్థురాలు కోసం వెతుకుతుండగా :17-10-2025 రోజున పెద్ద పెండ్యాల గ్రామ సమీపంలో గల కపిల్ వెంచర్ వద్ద నేరస్థురాలు అయిన రాజారపు తాటి యాదలక్ష్మి ని పట్టుకొని విచారించగా సదరు నేరస్థురాలు తన పేరు రాజారపు తాటి యాదలక్ష్మి, భర్త అశోక్, వయసు 28 సంవత్సరములు, కులం ఎస్సీ మాదిగ, వృత్తి కూలి పని, నివాసం పెద్ద పెండ్యాల గ్రామానికి చెందిన నేను నా యొక్క తల్లిదండ్రులది చిల్పూర్ మండలం లో గల పల్లగుట్ట గ్రామానికి చెందిన నేను 2013 సంవత్సరంలో పెద్ద పెండ్యాల గ్రామానికి చెందిన రాజారపు అశోక్, వయసు 33 సంవత్సరములు అను వ్యక్తితో ఇరువురము ప్రేమించుకొని అశోక్ యొక్క తల్లిదండ్రులను ఒప్పించి పెద్ద పెండ్యాల లోని అశోక్ ఇంటి వద్ద మా వివాహం జరిగినది. మాకు ఇద్దరు కూతుర్లు రాజారపు చైతన్య, వయసు 12 సంవత్సరాల, రాజారపు చరణ్య, వయసు 11 సంవత్సరంలో ఇద్దరు కుమారులు రాజారపు



నాని, వయసు 9 సంవత్సరాలు రాజారపు నిశాల్, వయసు 7 సంవత్సరములు కలరు. ప్రస్తుతం ప్రస్తుతం నా భర్త టీ స్టాల్ నందు టీ మేనేజర్ గా పని చేస్తూ ఉండేవాడు ఈ క్రమంలో గతంలో జనగామ, స్టేషన్ఘన్పూర్ , రఘునాధపల్లి లో సుమారుగా 9 సంవత్సరాలు పని చేసినాడు అప్పుడు మేము ఇద్దరము మా పిల్లలతో పాటుగా రఘునాథపల్లి లో ఉండే వాళ్ళం. మా వివాహం తర్వాత కొన్ని సంవత్సరములు కలిసిమెలిసి జీవించినాము ఆ తర్వాత నా భర్త మద్యానికి బానిసై నా మీద అనుమానంతో తరచుగా గొడవలు పడుచు ఉండేవాడు. గత మూడు నెలల నుండి నా భర్త హైదరాబాదులోని శంషాబాద్ దగ్గరలో కొత్తూరు అను ప్రాంతంలో టీ స్టాల్ మేనేజర్ గా పని చేస్తూ అప్పుడప్పుడు ఇంటికి వచ్చి వెళుతుండేవాడు. ఈ క్రమంలో గత వారం అనగా 10-10-2025 రోజున నా భర్త తన పని నుండి మా ఇంటికి వచ్చినాడు. అప్పటినుండి నా భర్త నాతో గొడవలు పెట్టుకుంటూ ఉండగా ఎంత సముదాయించి చెప్పినా కానీ నామీద అనుమానంతో నన్ను పలు విధాలుగా అంటుండగా నా భర్తను చంపినట్లైతే నేను నా ఇష్టం ఉన్నట్టుగా ఉండవచ్చు అని లేనిచో నా భర్త ఈ విధంగానే నన్ను ఇబ్బందులు పెడతాడు అని భావించి తేదీ 16-10-2025 రోజున సుమారు సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు నా పిల్లలు ఇంట్లో ఉండగానే నా మెడలో ఉన్నటువంటి చున్నీతో నా భర్త మెడకు చుట్టి చున్నీతో బిగించి గట్టిగా గుంజేసరికి నా భర్త మెడకు ఉరిలాగా చున్నీ పడి ఊపిరి ఆడక చనిపోయినాడు.

నిన్న నేరస్థురాలు రాజారపు తాటి యాదలక్ష్మి తన భర్తను చంపి ఇంటి వద్ద నుండి పారిపోయి రాంపూర్ వెళ్లే దారిలోని కపిల్ వెంచర్లు రాత్రి మొత్తం అక్కడే ఎవరికి కనపడకుండా పడుకొని ఈరోజు రాంపూర్ కి వెళ్లి అక్కడినుండి ఎటైనా వెళ్ళిపోదామని బయటికి వస్తుండగా పోలీసు వారు పట్టుకున్నారు.

మృతుడి తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉండడం వలన, నేరస్థురాలు తరుపున ఎవరు బంధువులు లేకపోవడం వలన, నేరస్థురాలు బెయిల్ పై వచ్చేంత వరకు మృతుడి/నేరస్థురాలి నలుగురు పిల్లలని ధర్మసాగర్ పోలీస్ వారు ప్రభుత్వ సంస్థ అయినా సి డబ్ల్యు సి వెల్ఫేర్ కమిటీ ) హన్మకొండ కి అప్పగించనైనది.

## పేదరిక నిర్మూలన ద్వారా మెరుగైన జీవితం



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 17, పేదరిక నిర్మూలన ద్వారా మెరుగైన సమాజ స్థాపన జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ అన్నారు. శుక్రవారం పాల్వంచ మండలంలోని కుంటి నాగులగూడెంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు నిరుద్యోగం, చదువుకోవాల్సిన వయసులో పనికి వెళ్లడం లాంటి ప్రధానమైన కారణాలు పేదరికంను సూచిస్తాయని తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించడం, దారిద్రరేఖకు దిగువన ఉన్న వారికి సంక్షేమ పథకాలు అందించడం ద్వారా పేదరికం తగ్గించవచ్చు అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామాలలో బాల్య వివాహాలను నిషేధించాలని కోరారు. పేదరికంను తగ్గించడం కోసం మహిళలు డ్వాక్రా గ్రూపులో చేరడం మరియు స్వయం సహాయక ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది తోట మల్లేశ్వర రావు, పాల్వంచ టౌన్ ఎస్ఐ జీవన్ రాజ్, పారా లీగల్ వాలంటీర్స్ బాడీషా బిక్షమయ్య, ఎం. జానకిరామ్, కె.వీరభద్రం,ఆర్. పి నాగమణి, గ్రామ పెద్దలు దశరాజు, రమేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు (18న) జరిగే రాష్ట్ర బంద్ కి సబ్బండా వర్గాల ప్రజలు సహకరించాలి.

యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు.
సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 17.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జినుకల కృష్ణ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్ లో చట్టంలి చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ కిలి
వాణిజ్య వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు, అన్ని వర్గాల ప్రజలు సహకరించి,
బీసీ ప్రజల న్యాయమైన డిమాండ్ కి మద్దతు ఇవ్వాలని పిలుపు నిచ్చారు .
రాజకీయ,విద్య,ఉద్యోగ అవకాశాలలో వెనుకబడిన తరగతుల వారికి జనాభాలి ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలోలి ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లును పార్లమెంట్లో వెంటనే చట్టం చేసి అమలు చేయాలనీ డిమాండ్ చేసారు.లి కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ ల అమలు కొరకు చిత్త శుద్ధి తో పనిచేయాలని,బీజేపీ రాష్ట్రము లో బీసీ బిల్లు కి మద్దతు ఇస్తూ కేంద్రలి ప్రభుత్వం లో వ్యతిరికిస్తూ ద్వందా వైఖరి అవలంబిస్తుందని,లి
బీసీ ప్రజల నోట్లో మట్టి కొడుతుందని అన్నారు.తెలంగాణ గడ్డ కి పోరాటాలు కొత్త కాదు అని సాయుధలి రైతంగా పోరాటం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం స్పూర్తితో సబ్బండాలి వర్గాల ప్రజల సహకారం తో పోరాడి బీసీ రిజర్వేషన్ అమలు సాధించుకుందామని మీడియాతో మాట్లాడినారు.



## హమాలీ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- లింగయ్య మరణం హమాలీ సంఘానికి తీరని లోటు
- హమాలీ సంఘం అధ్యక్షులు లోడి శ్రీహరి

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ ఆత్మకూర్(ఎం)
పల్లెర్ల గ్రామ హమాలీ సంఘం కార్మికుడు గర్షకోట లింగయ్య మృతి చెందరూ వారి కుటుంబాన్ని పరామర్శించిన హమాలీ సంఘం కార్మికులు వారి కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్బంగా అధ్యక్షులు లోడి శ్రీహరి మాట్లాడుతూ మాతో పాటు ప్రతీ పనిలో ముందు వుండే వారు కష్టానికే కన్నీళ్లు తెప్పించే వ్యక్తి మా నుండి దూరం కావడం చాలా బాధాకరం వారు వారి మృతికి సంతాపం తెలియజేస్తూ వారు హమాలీ సంఘానికి చేసిన సేవా మరువలేనిది. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమం లో హమాలీ సంఘం అధ్యక్షులు లోడి శ్రీహరి ఉపాధ్యక్షులు, వెంకట్ రెడ్డి మాజీ అధ్యక్షులు స్వామి,హమాలీ సంఘం నాయకులు గోపాల్,బాలయ్య, నర్సయ్య, కిష్టయ్య, అంజయ్య, అయిలయ్య, యాదయ్య, మచ్చగిరి,గోపాల్, ఉప్పలయ్య, అయిలయ్య,కుమార్,దశరథ,సంపత్,తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా ఉపవాస ప్రార్థనలు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల కేంద్రంలోని ఆర్.సి.యం చర్చి ఫాదర్ రెవ. ఫా. శౌరి ఆధ్వర్యంలో.. ఉపవాస కూడికను భక్తిశ్రద్ధలతో... నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ సువార్తికులు రెవ.ఫా.క్రీస్తు రాజు.వారు ప్రసంగిస్తూ... మనలో ఉన్న చెడును తీసేసి మంచి మార్గాన్ని ఏసుక్రీస్తు ఎలా చేశారో మనం కూడా అలా చేయాలని తెలిపారు తెలిపారు.ఈ సందర్భంగా.. ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో.... రెవ. ఫా. అమృతయ్య,రెవ. ఫా. మ్యారియో అన్ని గ్రామాల పంతులు , మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య కేసులో 08 మంది నిందితులకు ఏడు సంవత్సరముల కఠినకారాగార శిక్ష.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 17, కొత్తగూడెం లీగల్ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్ జడ్జ్ కోర్టులో ఎనిమిది మందికి ఏడు సంవత్సరముల కఠిన కారాగారా శిక్ష మరియు ఒక్కొక్కరికి ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కే. కిరణ్ కుమార్ శుక్రవారం తీర్పు చెప్పారు కేసు వివరాలు ఇలా ఉన్నాయి ... అశ్వాపురం మండలం కు చెందిన మొండి కుట్ట గూడూరు శ్రీనివాసరెడ్డి తన ఫిర్యాదు లో అశ్వాపురం మండలం మొండికుంట పరిధిలో రెండు ఎకరం ల వారసత్వ భూమి కలిగి ఉన్నామని తన తండ్రి గూడూరు మల్లారెడ్డి ని బెదిరించి అదే గ్రామానికి చెందిన మేడవరపు మంగపతి రావు , మేడవరపు సుధీర్, మేడవరపు సురేష్, పర్వత నరేష్ ,తుక్కని రామిరెడ్డి, కాసరబాద సత్యం, కాసరబాద రాములు, కాసరబాద సందీప్,గూడూరు జనార్ధన్ రెడ్డి అనువారు బెదిరించి తమ భూమిని ఆక్రమించుకున్నారని, పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ జరిగినప్పటికిని అట్టి భూమిని తిరిగి ఇవ్వలేదని, పెద్దమనుషుల సమక్షంలో తిట్టి చితక బాధారని అప్పుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికిని ఎవరు పట్టించుకోలేదని నాలుగు రోజుల క్రితం కూడా పైన పేర్కొనబడిన వారు అట్టి భూమి విషయంలో నువ్వు చనిపో లేదా మేం చంపేస్తామని మా నాన్న ను బెదిరించినారు. అప్పటి నుండి తనలోని మదన పడుతూ ఆవేదనకు గురై, న్యాయం జరగదని ,ఎవరి సహాయం దొరకదని , అంగబలం , ధన బలం ఉన్నవారికి న్యాయం జరుగుతుందని తర్వాత మేము ఏమి చేయలేమని నిర్ణయానికి వచ్చి 2021 మార్చి 03 న తన వంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అని అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.రాజు కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు , కోర్టులో 12 మంది సాక్షులను విచారించారు. కేసు విచారణలో ఉన్నప్పుడు కాసర బాడ సత్యము పరమపదించాడు. విచారణ అనంతరము మంగపతి రావు, సుధీర్, సురేష, నరేషు, రామిరెడ్డి , సత్యం,రాములు, సందీప్, జనార్ధన్ రెడ్డిలపై నేరము రుజువు కాగా 08 మందికి ఏడు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు మనిషికొక్కంటికి రూ.5,000/- ల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు నిర్వహించారు. (కోర్టు నోడల్ ఆఫీసర్ )ఎస్సై డి. రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి ఎం. ఈశ్వరరావు సహకరించారు.

# ఘనంగా అశ్వరావుపేటలో ఆధునిక పద్ధతిలో ఆయిల్‌పామ్ విత్తనాలు నాటే కార్యక్రమం...

## రైతులకు స్థిరమైన ఆదాయం కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరావు కీలక సూచనలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 17,** తెలంగాణ రాష్ట్ర నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో అశ్వరావుపేట మండలం నారావారి గూడెం గ్రామంలో ఆదునిక పద్ధతిలో ఆయిల్‌పామ్ విత్తన నాటింపు మరియు రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార మరియు చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ముఖ్యఅతిథిగా, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగామయి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ, ఆయిల్‌పామ్ పంటను వాతావరణాని కి అనుగుణంగా, ధృవీకరించబడిన హైబ్రిడ్ విత్తనాల ద్వారా, సమయానికి తగిన సాంకేతిక పద్ధతులు, మందుల వినియోగం పాటిస్తూ సాగించడం ద్వారా పంట నష్టాలను తగ్గించవచ్చని, రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించవచ్చని తెలిపారు. నాణ్యతలేని తల్లి మొక్కలను నర్సరీ నుంచి బయటకు తీసుకురావద్దు, విత్తన నాణ్యతను కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, అలాగే, ఆయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు, స్థానిక మరియు ప్రైవేట్ పరిశ్రమల ద్వారా పంటను సమగ్ర మార్కెట్‌కు కనెక్ట్ చేసి, బై-ప్రొడక్ట్స్ వాడకం ద్వారా అదనపు ఆదాయాన్ని రైతులకు అందించడం ముఖ్యమని అన్నారు.

గతంలో పంటలు నష్టపోవడం, మార్కెటింగ్ సమస్యలు ఎదుర్కోవడం వంటి సమస్యలు ఎదురైనప్పటికీ, శాస్త్రీయ పద్ధతులు, నర్సరీ నియంత్రణలు, సాంకేతిక శిక్షణ ద్వారా సమస్యలను అధిగమించవచ్చని. రాష్ట్రవ్యాప్తంగా 10%-%20 లక్షల ఎకరాలకు ఆయిల్‌పామ్ పంట విస్తరించవచ్చని, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఫ్యాక్టరీల కలయిక ద్వారా మార్కెటింగ్, ప్రాసెసింగ్ సదుపాయాలను సమకూర్చి, రైతులకు స్థిరమైన ధరలు మరియు ఆదాయం అందించగలమని ఆయన తెలిపారు.

భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం దేశంలో ఆయిల్‌పామ్ ఉత్పత్తిలో అగ్ర స్థానం సంపాదించాలి మరియు రైతులు ఆధునిక పద్ధతుల్లో సాగించిన పంట ద్వారా అధిక లాభాలను పొందగలిగేలా అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. ఆయిల్‌పామ్ పంట సంరక్షణ, నర్సరీ నుండి సరైన విత్తన సరఫరా, సాంకేతిక శిక్షణ, మార్కెటింగ్ మరియు ప్రాసెసింగ్ వ్యవస్థలను సమకూర్చడం ద్వారా రైతుల స్థిరమైన మరియు లాభదాయకమైన వ్యవసాయ జీవితం సాధ్యమవుతుందని మంత్రి ప్రత్యేకంగా చెప్పారు.

అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ..
రైతుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే ఆయిల్ పామ్ సాగు కార్యక్రమం అని అన్నారు

ఈ శుభవేళలో మనం నాటే ప్రతి విత్తనం కేవలం మొక్క కాదు ౹ అది రైతు గుండెల్లో ఉజ్వల భవిష్యత్తుకు బాట వేస్తున్న ఆశాకిరణం అని ఆశ భావం వ్యక్తం చేశారు.
మన రైతులు ఈరోజు నాటుతున్న విత్తనాలు రేపటి పామాయిల్ తోటలకు పునాది అన్నారు. ఈ విత్తనాలు పండ్లను మాత్రమే ఇవ్వవు, ఉపాధి, ఆదాయం, ఆత్మవిశ్వాసం కూడా అందిస్తాయి అన్నారు. మన జిల్లాలోనే వ్యవసాయ ఉత్పత్తికి కేంద్రంగా ఉన్న ఆధునిక ఆయిల్ పామ్ నర్సరీ, రైతులకు ఆర్థిక స్థిరత్వం కల్పించే దిశగా మరో కీలక అడుగు వేసిందన్నారు .
ఈ ఆయిల్ ఫామ్ ద్వారా వచ్చే రోజుల్లో సుమారు 5,000 నుండి 10,000 మంది వరకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. కేవలం సాధారణ రైతులు మాత్రమే కాకుండా, గిరిజన రైతులు కూడా ఇప్పుడు నర్సరీలు ఏర్పాటు చేసుకునే సామర్థ్యాన్ని పొందుతున్నారు. ఇది నిజంగా మన ప్రాంతం అభివృద్ధికి కొత్త అధ్యాయం అన్నారు.
హార్టికల్చర్, అగ్రికల్చర్ రంగాల్లో ఈ ప్రగతిని మరింత విస్తరించే లక్ష్యంతో మంత్రివర్యులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నారు అని,మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ ప్రయత్నాలతో రాష్ట్రంలోనే ఒక మోడల్ జిల్లాగా నిలవనుంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ చందా రాఘవరెడ్డి, ఆయిల్ ఫెడ్ ఎండి శంకరయ్య, నాచారం పిఎసిఎస్ అధ్యక్షుడు ఎర్ర రాఘవరావు, ఆయిల్ పెట్ రాష్ట్ర అడ్వైజరీ కమిటీ అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, ఆయిల్ పెడ్ జిఎం సుధాకర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవెల్లి వీరభద్రరావు, ఆయిల్ ఫెడ్ ఓ ఎస్ డి అడపా కిరణ్ కుమార్, వ్యవసాయ కళాశాల డీన్ హేమంత్ మరియు రైతులు వ్యవసాయ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని మండల కేంద్రంలో బంద్ కు పిలుపు

- చింతకాని మండలం బిజెపి అధ్యక్షులు కొండ గోపి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని నేడు అనగా 18-10-25 నా, ఉదయం 09:00 గంటలకు చింతకాని మండలం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మద్దతు తెలియజేయడం జరుగుతుంది. కాబట్టి మండల నాయకులు కార్యకర్తలు బీసీ సోదరులు సానుభూతిపరులు అందరు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము

## మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 17.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మాందాపురం గ్రామం నాతాలగూడెం గ్రామ%శీ% లింగరాజుపెల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రారంభోత్సవం చేసినారు.
రైతులతో నేరుగా మాట్లాడినారు ఒడ్లు నాణ్యత వచ్చే విధంగా ఆరబెట్టాలని ఏ గ్రేడు రేటుకే అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని. మార్కెట్ కు సంబంధించిన మౌలిక వసతులు అన్ని మండల కేంద్రము అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సివిల్ సప్లై వారు ఏర్పాటు చేస్తారని టైం కు లారీలు వస్తాయని. భార్దని బస్తాలు ఏర్పాటు చేస్తామని దిగులుపడవద్దని మాట్లాడినారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సిబ్బంది,అగ్రికల్చర్ సిబ్బంది,పోలీస్ డిపార్ట్మెంట్, సివిల్ సప్లై జిల్లా అధికారులు బాలమణి, స్వరూపారాణి, మండల నాయకులు మాజీ ఎంపీపీ నూతి రమేషు అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కనుకల కిష్టయ్య మార్కెట్ చైర్మన్ బీమా నాయక్ జక్కజంగారెడ్డి బత్తిని సహదేవు, మాదాపురం ఐకెపి సెంటరు రైతు దంతూరి అంజయ్య గౌడ్ నాతాళ గూడెం ఐకెపి సెంటర్ రైతు శ్రీశైలం. వివోఏ. కే. కావ్య పి లలిత, లింగరాజు పెల్లి ఐకెపి సెంటర్ సిబ్బంది వి వి కే బొడ్డుపెల్లి రమణ, అధ్యక్షులు మునుకుంట్ల పున్నమ్మ,కార్యదర్శి గంగదారి సంతోష,కోశాధికారి బొడిగె ప్రశాంతి ,మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.
నాతాలగూడెం ఐకెపి సెంటర్ సిబ్బంది వివో ఏ అధ్యక్షులు ఉదయగిరి బాలమణి కార్యదర్శి మోటి మంగమ్మ, బుక్కు కీపర్ సిహెచ్ బాలమణి, ఏబీఎన్ అంజయ్య సిసిబి బాబు రవీందర్ అశోక్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఏరుగట్ల డబల్ బెడ్ రూమ్ బాధితులకు న్యాయం చేయండి

- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన బిజెపి నేతలు
- ఫిర్యాదుకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్
- బాధితులకు న్యాయం చేస్తానని హామీ



**సి కె న్యూస్ ప్రతినిధి:** సత్తుపల్లి నియోజకవర్గం, పెనుబల్లి మండలం, ఏరుగట్ల గ్రామంలో డబుల్ బెడ్రూమ్ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో జరుగుతున్న అక్రమాలపై భారతీయ జనతా పార్టీ నాయకులు గళమెత్తారు. శుక్రవారం ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి, జాయింట్ కలెక్టర్ పీ. శ్రీనివాస రెడ్డికి ఫిర్యాదు చేశారు.
బీజేపీ బృందం విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సానుకూలంగా స్పందించి, బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. డబుల్ బెడ్రూమ్స్ కోసం ఎవరైతే తమ స్థలాలను ఇచ్చారో, ఆ 15 మందికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ డబుల్ బెడ్రూమ్స్ కేటాయిస్తామని తెలిపారు. మిగిలిన ఇళ్లు కూడా కేవలం అర్హులైన లబ్ధిదారులకే అందజేస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, జిల్లాలో ఎక్కడైనా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించినట్లు తేలితే, వాటిని వెంటనే రద్దుచేసి, అర్హులకు కేటాయిస్తామని కలెక్టర్ బీజేపీ బృందానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ఏరుగట్ల గ్రామస్తులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కూడా జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు కలెక్టర్‌ను ప్రత్యేకంగా కోరారు.
ఇదే విషయంపై బీజేపీ నాయకులు జాతీయ స్థాయిలో కూడా ఫిర్యాదు చేశారు. జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచంద్ర రావుకి, జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ శ్రీ హుస్సేన్ నాయక్కి ఫిర్యాదు అందించగా, వారు ఇరువురు సానుకూలంగా స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ ఏవి రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు విజయరాజ్, మండల అధ్యక్షుడు బుర్ర నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరిణి వీరంరాజు, సుదర్శన్ మిశ్రా, మట్టా ప్రసాద్, పడిగల మధుసూదన్, పర్సా రాంబాబు, ఏరుగట్ల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ సీజన్ నుంచి పత్తి పంట అమ్మకాలు 'కపాస్ కిసాన్' లోనే ...

### - మండల వ్యవసాయ అధికారి

**సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి** ,చింతకాని మండలంలోని పత్తి పంట వేసిన రైతులందరు ఈ సీసన్ నుంచి పత్తి అమ్మకాలు మొత్తం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కపాస్ కిసాన్ అనే మొబైల్ అప్ ద్వారా రైతు యొక్క మొబైల్ నంబర్ తో లాగిన్ అయ్యి స్లాట్ బుక్ చేస్కువాలిసివుంటుంది కావున పత్తి పంట వేసుకున్న రైతులందరు తమ సంబంధిత ఏఈవోలు దగ్గరికి వెళ్లి పంట నమోదు వెబ్సైటులో తమ యొక్క మైబైల్ నంబర్ సరిగ్గా వుందో లేదో చూసుకొని లేని యడల తమ మొబైల్ నంబర్ సరిచేసుకోవాలని, మొబైల్ నంబర్ సరిగ్గా లేకపోతే పత్తి సీసీఐ లో అమ్ముకోవడం కుదరదు కాబట్టి పత్తి రైతులందరు ఇది గమనించి తమ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గరికి వెళ్లి మొబైల్ నంబర్ సరిచేసుకోవాలని చింతకాని మండల వ్యవసాయ అధికారి
సోములపల్లి మానస తెలియజేశారు.

## తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి.

- మార్కెట్లో అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి.
- బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 17.** వలిగొండ మండల కేంద్రంలో ధాన్యంతో పాటు పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి వర్కుడుపెల్లి గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ. ,రాష్ట్ర ప్రభుత్వా%శీ% రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనదని విమర్శించారు.పంటలకు గిట్టుబాటు ధరలు,బోనస్ డబ్బులు,ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు,ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించ్చారు.
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన రెండులక్షల రైతు రుణమాఫి సంపూర్ణంగా అమలు చేయకపోవడంతో పాటు వరి ధాన్యం క్వింటాలుకు ?500 లు బోనస్ ఇస్తామని నేటికీ ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక వైపు ధాన్యం,మరోవైపు పత్తిపంట చేతికోస్తుండటంతో అమ్ముకునేందుకు ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అదునుగా భావించిన దళారులు రైతులనుండి అందినకాడికి దోచుకుంటున్నారు.రైతుల ఇబ్బందులను ప్రభుత్వం అర్ధం చేసుకొని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన గిట్టుబాటు ధరలు చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## రైతులు పండించిన దాన్యం,పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చెయ్యాలి.

**తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి.**

**బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్.**

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 17.** వలిగొండ మండల కేంద్రంలో ధాన్యంతో పాటు పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ. ,రాష్ట్ర ప్రభుత్వా%శీ% రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనదని విమర్శించారు.పంటలకు గిట్టుబాటు ధరలు,బోనస్ డబ్బులు,ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు,ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన రెండులక్షల రైతు రుణమాఫి సంపూర్ణంగా అమలు చేయకపోవడంతో పాటు వరి ధాన్యం క్వింటాలుకు ?500 లు బోనస్ ఇస్తామని నేటికీ ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక వైపు ధాన్యం,మరోవైపు పత్తిపంట చేతికోస్తుండటంతో అమ్ముకునేందుకు ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అదునుగా భావించిన దళారులు రైతులనుండి అందినకాడికి



దోచుకుంటున్నారు.రైతుల ఇబ్బందులను ప్రభుత్వం అర్ధం చేసుకొని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన గిట్టుబాటు ధరలు చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## దాన్యం,పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చెయ్యాలి.



బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్.

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 17.** వలిగొండ మండల కేంద్రంలో ధాన్యంతో పాటు పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ మీడియాతో సంగం గ్రామంలో మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వా%శీ% రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనదని విమర్శించారు.పంటలకు గిట్టుబాటు ధరలు,బోనస్ డబ్బులు,ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు,ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన రెండులక్షల రైతు రుణమాఫి సంపూర్ణంగా అమలు చేయకపోవడంతో పాటు వరి ధాన్యం క్వింటాలుకు ?500 లు బోనస్ ఇస్తామని నేటికీ ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక వైపు ధాన్యం,మరోవైపు పత్తిపంట చేతికోస్తుండటంతో అమ్ముకునేందుకు ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అదునుగా భావించిన దళారులు రైతులనుండి అందినకాడికి దోచుకుంటున్నారు.రైతుల ఇబ్బందులను ప్రభుత్వం అర్ధం చేసుకొని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన గిట్టుబాటు ధరలు చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఈ రోజు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారి మరియు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ టిపిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి గార్ల ఆదేశానుసారం.

- పాలకుర్తి మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్ ..



**పాలకుర్తి అక్టోబర్ 17 సికె న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండలంలోని అయ్యగారుపల్లి కోతులబదు దుబ్బ తండా ఎస్ పి లక్ష్మీనారాయణ పురం మైలారం ముత్తారం గ్రామాల్లో (ఐకేపీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ రోజు పాలకుర్తి మార్కెట్ చైర్పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ మరియు బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు..

ఈ సందర్భంగా బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు గిరాగాని కుమార్ స్వామిమాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలి. రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలి ఎవరైనా అవినీతి పాల్పడి సహించేది లేదు అని కఠిన హెచ్చరిక జారీ చేశారు అలాగే ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాలు తేమశాతం కొలిచే పరికరాలు సక్రమంగా పనిచేయాలి చెల్లింపు సమయానికి జరగాలి సంబంధించిన అధికారులు ఆదేశించారు రైతు సంక్షేమ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతాయి రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో పాలకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు పులి గణేష్ మాజీ సర్పంచ్ యాకాంతరావు సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిల ఆదినారాయణ( ఎఫ్ ఎస్ సి ఎస్) మాజీ చైర్మన్ అడ్డూరి రవీందర్రావు ఏపిఎం చంద్రశేఖర్ మార్కెట్ డైరెక్టర్ యాకన్న స్వామి సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి కుమార్ స్వామి బానోత్ కిషన్ గుగులోత్ కిషన్ బొమ్మగాని భాస్కర్ గౌడ్ గూగులోతు అశోక్ వ్యవసాయ అధికారులు ఐకేపీ ప్రతినిధులు రైతులు స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## వెలిగండ్ల హాస్టళ్ల దయనీయ పరిస్థితి- ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి: సిపిఎం డిమాండ్



**వెలిగండ్ల మండలం, సికె న్యూస్ :** వెలిగండ్ల మండలంలోని ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి రోజు రోజుకు అధ్వాన్నంగా మారుతోంది. విద్యార్థుల సంక్షేమం అనే పేరుతో నడుస్తున్న హాస్టళ్లలో కనీస మౌలిక వసతులు కూడా లేని పరిస్థితి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ విషయంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సరైన సదుపాయాలు కల్పించాలని సిపిఎం పార్టీ నాయకులు కఠినంగా డిమాండ్ చేశారు.శుక్రవారం వెలిగండ్ల హాస్టళ్లను సందర్శించిన పార్టీ నాయకుడు రాయలమాల కొండయ్య మాట్లాడుతూ %-% "40 సంవత్సరాలుగా రెండు హాస్టళ్లు అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. విద్యార్థులు రేకుల షెడ్లలో నివసిస్తున్నారు. బాత్రూములు, లెటిన్స్ సౌకర్యం లేక విద్యార్థులు బహిరంగ ప్రదేశాల్లో స్నానాలు, శౌచకార్యాలు చేసుకోవాల్సి వస్తోంది. ఇది ప్రభుత్వ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనం" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వెలిగండ్ల ఎస్సీ హాస్టల్లో ప్రస్తుతం 114 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ వారికి తగిన వసతులు ఏవీ లేవని, బీసీ హాస్టల్లో 95 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ తాగునీరు, కాస్మెటిక్ వస్తువులు, భోజన నాణ్యత పరంగా తీవ్ర లోపాలు ఉన్నాయని ఆయన తెలిపారు. "బయోమెట్రిక్ విధానం పెట్టడమే కాకుండా, ముందుగా విద్యార్థులకు మానవతా దృక్పథంతో సక్రమ వసతులు కల్పించాలి," అని అన్నారు.నాయకులు జిల్లా సంక్షేమ అధికారి మరియు సంబంధిత శాఖ మంత్రికి విజ్ఞప్తి చేస్తూ %-% హాస్టళ్లకు శాశ్వత ప్రభుత్వ భవనాలు నిర్మించాల్సిన అవసరం అత్యవసరమైందని, ఆరుబయట బస చేస్తున్న విద్యార్థుల జీవనానికి ప్రమాదం తలెత్తుతోందని హెచ్చరించారు.అలాగే మెనూ ఛార్జీలను ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెంచి, కాస్మెటిక్ చార్జీలు సమయానికి చెల్లించడం, రెగ్యులర్ వార్డెన్లు, ట్యూటర్లు నియమించడం, తాగునీటి ప్యూరిఫై ప్లాంట్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తక్షణం అమల్లోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరారు.వెలిగండ్ల హాస్టల్ సమస్యకు జిల్లా స్థాయి అధికారుల తక్షణ పర్యవేక్షణ, శాశ్వత భవనాల నిర్మాణానికి బడ్జెట్ కేటాయింపు, విద్యార్థుల మౌలిక హక్కుల పరిరక్షణ అవసరమని సిపిఎం పార్టీ తీవ్రంగా డిమాండ్ చేసింది.

## విద్యార్థిని వైద్య చికిత్స కోసం ఎల్.ఓ.సి. అందించిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -17:** రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఇంటర్ విద్యార్థిని పి. శ్లోక వైద్య చికిత్స నిమిత్తం లక్ష రూపాయల ఎల్ఓసి అందజేశారు.

ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని పి. శ్లోక ఐదేళ్లుగా ఎముకలకు వచ్చిన ట్యూమర్ కారణంగా ఇబ్బంది పడుతోందని, ఇప్పటికే ఎడమ చేయి తొలగించగా, వెన్నెముక సర్జరీ కూడా జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఊపిరితిత్తుల్లో కూడా ట్యూమర్ ఏర్పడిందని, తండ్రి కూడా లేకపోవడంతో, చికిత్స కోసం ఆర్థిక సాయం చేయాలంటూ మంత్రివర్యులు తుమ్మల ను శ్లోక కుటుంబ సభ్యులు ఆశ్రయించగా, ప్రభుత్వం ద్వారా ఒక లక్ష రూపాయలకు మంత్రి తుమ్మల ఎల్ఓసి ఇప్పించారు. కృత్రిమ చెయ్యి ఏర్పాటుతో పాటు, పై చదువుల విషయంలో సాయం చేస్తానని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. ప్రస్తుతం శ్లోక ఖమ్మంలోని సాహితి ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతోంది.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్ల బంద్‌కు ఖానాపురం మండల లంబాడి జేఏసీ సంపూర్ణ మద్దతు

### ఖానాపురం మండల లంబాడి జేఏసీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్



**ఖానాపురం: సికె న్యూస్ :** బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపై ఖానాపురం మండల లంబాడి జేఏసీ కన్వీనర్ గుగులోతు కిషన్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ జె ఏ సి పిలుపునిచ్చిన ఈ నెల 18వ తేదీ బంద్‌కు తమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు. పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ద్వారా సాధించాల్సిన అంశాన్ని రాష్ట్ర శాసనసభలో చర్చించి,ఆ నెపాన్ని ఇతరులపైకి తోసేసే ప్రభుత్వ ప్రయత్నం మూర?త్వమని గుగులోతు కిషన్ నాయక్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు రామస్వామి నాయక్,ఆల్ బంజారా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగులోతు లక్ష్మణ్ నాయక్,భూక్యా వెంకన్న నాయక్,జాటోత్ బాలు నాయక్,గుగులోతు బాలు నాయక్, బాధవత్ బాల కిషన్ నాయక్ పాల్గొన్నారు.

## ప్రజా ప్రయోజనాలపై ప్రైవేటీకరణ దెబ్బ- దద్దాల నారాయణ యాదవ్ హెచ్చరిక

**వెలిగండ్ల మండలం, సికె న్యూస్ :** కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనే ప్రధానమంత్రి చంద్రబాబు నాయుడు కుతంత్రాలను అడ్డుకునేందుకు పార్టీ శ్రేణులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేదలకు విద్య, వైద్యం అందకుండా చేసే దిశగా జరుగుతున్న చర్యలు ప్రజా వ్యతిరేకమని ఆయన తీవ్రంగా విమర్శించారు.వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు నిర్వహిస్తున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో భాగంగా, వెలిగండ్ల మండల కేంద్రం మరియు మోటుపల్లి గ్రామాల్లో శుక్రవారం రచ్చబండ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి ఆధ్వర్యం వహించారు.ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధి ఉన్న ప్రభుత్వమే ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ స్థాపన లక్ష్యంగా ముందుకు సాగుతుందని, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ కాలంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆ దిశగా చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. అయితే, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ప్రజా ఆస్తులను అమ్మకానికి పెట్టి ప్రతి రంగాన్ని ప్రైవేటు చేతుల్లోకి నెట్టేస్తోందని ఆయన ఆక్షేపించారు.ఆరోగ్యశ్రీ పథకం వంటి పేదల సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల పేదలు చికిత్సకు నోచుకోవడం లేదని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇసుక, మద్యం వంటి రంగాల్లో దోపిడీతో పాలన సాగుతుందని అన్నారు. ప్రజా ఉద్యమమే చంద్రబాబు ప్రభుత్వానికి సమాధానం అని, కోటి సంతకాల సేకరణతో ఆ ప్రైవేటీకరణ యత్నాలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు.ఆయన అనంతరం ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పార్టీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, కటికల వెంకటరత్నం, ఎలికా నారాయణ, పల్నాటి భాస్కర్ రెడ్డి, గూడూరి అనిల్ బాబు, కాకర్ల వెంకటేశ్వర్లు, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ సయ్యద్ హమీద్, గాలి తిరుపతిరెడ్డి, సర్పంచ్ తాతపూడి సురేష్‌బాబు, తాతపూడి నాని తదితరులు పాల్గొన్నారు.





## రీవెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులను వేధిస్తున్నారు

**తాడేపల్లి: సికె న్యూస్ :** రీవెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులను వేధిస్తున్నారని వైయస్ఆర్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దివ్యాంగుల విషయంలో చంద్రబాబు రాక్షసంగా వ్యవహరిస్తున్నారని, వారికి ఇచ్చే ఫించన్ లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సామాజిక భద్రత అనేది లేకపోతే పేద వర్గాలు ఏమవ్వాలని ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో దివ్యాంగుల విభాగం రాష్ట్ర కమిటీ, జిల్లా అధ్యక్షుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పులిపాటి దుర్గారెడ్డి, దివ్యాంగుల విభాగం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ప్రసంగించారు...ఆయన ఏమన్నారంటే...

దివ్యాంగులకు సంబంధించిన ప్రతి సమస్యపై మన నాయకుడు వైయస్ జగన్ క్షుణ్ణంగా తెలుసుకుంటూనే ఉన్నారు. వైయస్ జగన్ హయాంలో నిస్సహాయులుగా ఉన్న వర్గాలకు, దివ్యాంగులకు సమాన హక్కులు కల్పించడం, అంతిమంగా దివ్యాంగులకు ఎలా లబ్ధిచేయాలని తపించారు. సాంకేతిక కారణాలతో దివ్యాంగులను ఇబ్బంది పెట్టకుండా, నిబంధనలు సరళీకృతం చేయాలని, అవసరమైన సవరణలు చేశారు. క్యాలెండర్ పెట్టుకుని జగనన్న పాలనలో ఏ నెలలో ఏం వస్తుందని సంక్షేమ లబ్ధిదారులకు హక్కుగా లభించేలా చేశారు. పాలన అంటే ఒక సార్థకత దానిని నాడు వైయస్ రాజశేఖరరెడ్డి గారు ఆ తర్వాత వైయస్ జగన్ గారి హయాంలో చూశారు. అసమానతలు తొలగించి రాజ్యాంగ స్పూర్తిని అమలుచేసింది వైయస్ జగన్ గారి పాలనలోనే. మానవత్వంతో పాలన సాగించడం అనేది చూశాం. వైయస్ఆర్‌సీపీ అనేది ప్రజల్లో నుంచి వచ్చిన పార్టీ కాబట్టి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకెళుతుంది. వైయస్ జగన్ గారి పాలనకు పూర్తి వ్యతిరేకంగా చంద్రబాబు పాలన సాగుతుంది. ఏ రకంగా వడపోసి సంక్షేమ పథకాల లబ్ధిదారులను తగ్గించాలనేది చంద్రబాబు లక్ష్యం. చంద్రబాబు సంక్షేమం అంతా తనకోసం అయిన వారికే తప్ప నిజమైన లబ్ధిదారులకు కాదు. ఎల్లో మీడియా, ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు చంద్రబాబు చేతిలో ఉన్నాయి. ఊతకర్రల సాయంతో కల్లబొల్లిమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. దివ్యాంగుల విషయంలో చంద్రబాబు రాక్షసంగా వ్యవహరిస్తున్నారు. దివ్యాంగులకు ఇచ్చే ఫించన్ లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సామాజిక భద్రత అనేది లేకపోతే పేద వర్గాలు ఏమవ్వాలి. దివ్యాంగులకు ఫించన్లు అవసరమా అనే చర్చ లేవనెత్తారు చంద్రబాబు. దానికి ఎల్లో మీడియా బాకా ఊదుతోంది. రీవెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులను వేధిస్తున్నారు. వికలాంగుల విషయంలో వైయస్ జగన్ గారు ఏనాడు పార్టీలు చూడలేదు. వారికి ఎలా చేయూత ఇవ్వాలి, వారు ఆత్మగౌరవంతో ఎలా బతకాలి అని ఆలోచించారు. వైయస్ జగన్ గారి పాలన ఈ ఐదేళ్ళు కొనసాగి ఉంటే ఒక కొత్త జనరేషన్ తయారయ్యేది. ఒక మంచి వ్యవస్థలను వైయస్ జగన్ గారు రూపొందిస్తే చంద్రబాబు దానిని కుప్పకూల్చారు. వైయస్ జగన్ పాలనలో నాడు నేడు పేరుతో స్కూల్స్ అభివృద్ధి జరిగితే ఇప్పుడు ఏం జరుగుతుంది. కురుపాం, తురకపాలెం ఘటనలే ఇందుకు నిదర్శనం. ఇది క్రిమినల్ నెగ్లిజెన్స్ కాదా.? ప్రభుత్వం దృష్టికి ఇవి రాలేదా..? ఇవి వైఫల్యాలు కావా..? పాలన అనేది ఒక యజ్ఞంలా జగన్ గారు భావించారు. జగన్ గారు సంక్షేమ పథకాల డెలివరీ పెడితే చంద్రబాబు లిక్కర్ షాప్‌లు, బెల్ట్ షాపులు పెట్టి లిక్కర్ డెలివరీ చేస్తున్నారు. పోలీస్ వ్యవస్థను కూడా రెడ్ బుక్ పేరుతో నాశనం చేశారు. మళ్ళీ అధికారం రాదని తెలిసి చంద్రబాబు ఆయన కుమారుడు బరితెగించి వ్యవహరిస్తున్నారు. వైయస్ఆర్‌సీపీ ఒక బలీయమైన శక్తిగా రూపొందింది. అందుకు ఉదాహరణే వైయస్ జగన్ గారి పర్యటనలకు వస్తున్న లక్షలాది మంది జనమే. కోటి సంతకాల సేకరణలో మీ విభాగం కూడా సమన్వయంతో పనిచేయాలి. మీ పరిధిలో ఉన్నంత మేరకు వైయస్ఆర్‌సీపీ బలోపేతానికి కృషిచేయండి.

మేరుగ నాగార్జున, మాజీ మంత్రి

దేశ చరిత్ర లోనే దివ్యాంగులకు భరోసా, ఆత్మస్థైర్యం కల్పించింది జగనన్న పాలనలోనే. ఏపీలో కూటమి ప్రభుత్వం దివ్యాంగులను మోసగించింది. వెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులను ఆసుపత్రుల చుట్టు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు. పెన్షన్ల రీవెరిఫికేషన్ పేరుతో వారికి నరకయాతన చూపుతున్నారు. చంద్రబాబు ఇదేనా మానవత్వం. చంద్రబాబు దివ్యాంగుల పట్ల నువ్వు చేస్తున్నది మోసం, దగా కాదా అని ప్రశ్నిస్తున్నాం.